VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాపార్టీ పోటీ
స్వతంత్రంగా చేస్తుందని ప్రకటన

కర్నూలు, మార్చి 31

రానున్న ఆంధ్ర మునిసిపల్ ఎన్నికలలో ప్రజాపార్టీ స్వతంత్రంగా పోటీచేస్తుందని మంత్రివర్గంలో ప్రజాపార్టీ ప్రతినిధి డాక్టర్ ఏ. వి. నాగేశ్వరరావుగారు నేడు పత్రికా విలేఖరులకు తెలిపారు.

అయితే కాంగ్రెసుతో ఎన్నికల ఒడంబడిక చేసుకోడానికి తాము సిద్ధులం కావున్నారు.

విశాలాంధ్ర

205677

సంపుటి 4 ★ విజయవాడ: సోమవారం ఏప్రిల్ 2; 1956 ★ సంచిక 372

గోవా జాతీయ కార్యకర్తల అరెస్టు

సావంతవాడీ, మార్చి 31

గోవాలోని పోర్చుగీసు అధికారులు గతివారంలో సుమారు వందమంది జాతీయ కార్యకర్తలను అరెస్టు చేసినట్లు అక్కడివున్న గోవా జాతీయసభ కార్యాలయానికి వార్తలు చేరాయి.

హైద్రాబాదులో ప్రాంతీయ నూనె విత్తుల పరిశోధనాలయం

నెలకొల్పడానికి కేంద్ర నూనెవిత్తుల సంఘంవారి నిర్ణయం

★★★

కోయంబత్తూరు, ఢిల్లీ, కాన్పూరు, లూధియానాల్లో కూడా మరి నాలుగు కేంద్రాలు

కాన్పూరు, మార్చి 31

హైద్రాబాదు, కాన్పూరు, కోయంబత్తూరు, న్యూఢిల్లీ, లూధియానాలలో ఐదు ప్రాంతీయ నూనెవిత్తుల పరిశోధనాగారాలను స్థాపించాలని కేంద్ర నూనె విత్తుల సంఘం వారు నిర్ణయించారు.

ఈ ప్రాంతీయ పరిశోధనా గారాలలో జరగవలసిన పని వివరాలను తయారు చేయడానికి ఒక ఉప సంఘాన్ని కూడా నియమించారు.

కేంద్ర నూనె విత్తుల సంఘం 17 వ సాధారణ సమావేశం నేడు శ్రీ ఎం. ఎస్. రంధావా అధ్యక్షతను జరిగింది. శ్రీ రంధావా భారత వ్యవసాయ పరిశోధక సంస్థ ఉపాధ్యక్షులు.

మధ్యప్రదేశ్ లో రెండు సౌరాష్ట్ర, మైసూరు, పశ్చిమ బంగాలలో ఒక్కొక్కటి పరిశోధన కేంద్రాలను స్థాపించాలని కూడా నిర్ణయించారు.

శ్రీ రంధావా ఆ సమావేశంలో ప్రసంగిస్తూ భారత దేశంలో నూనె విత్తుల ఉత్పత్తి బాగా పెరిగిందన్నారు. ద్వితీయ ప్రణాళిక కాలంలో వీటి ఉత్పత్తిలో 70 లక్షల టన్నులు అధికం కావల వస్తారు. ఇందులో వేరుసెనగ 47 లక్షల టన్నులు, నువ్వులు ఆరున్నర లక్షల టన్నులు, ఆవాలు పదిలక్షల టన్నులు, అవిసెలు నాలుగుంపావు లక్షల టన్నులు, ఆముదాలు ఒకటిన్నర లక్షల టన్నులు వుంటాయన్నారు.

అత్యావసరం కాని శాకతైలాలమీద ప్రభుత్వం విధించ సంకల్పించిన పన్నుకు సగానికి సగం తగ్గించాలని ఈ సమావేశంలో ఒక తీర్మానం ఒక తీర్మానం చేశారు.

పుగాకు ధరల తగ్గుదల సమస్య
మంత్రి సమక్షంలో గుంటూరులో చర్చలు

గుంటూరు, మార్చి 31

పుగాకు పంటకు ధరలు తగ్గిపోతున్న విషయమై విచారించేందుకు ఈ వేళ వ్యవసాయ శాఖామంత్రి కందుల ఓబులరెడ్డిగారు గుంటూరులో వ్యాపారస్థుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విదేశీ కంపెనీలైన ఐ. యల్. టి. డి., బి. ఐ. టి. ప్రతినిధులూ, దేశీయ వ్యాపారులూ హాజరయ్యారు.

సీజను ప్రారంభంలో యిచ్చిన ధరలు తుదివరకూ యివ్వక క్రమంగా బాగా తగ్గించారనే విషయం చర్చకు వచ్చినప్పుడు ఐ. యల్. టి. డి. ప్రతినిధి తాము ధరలు తగ్గించలేదనీ, అప్పుడూ యిప్పుడూ ఒకే రేటు ఇస్తున్నామనీ, గ్రేడ్లు తగ్గిన సందర్భాలలోనే ధరలు తగ్గించి చేస్తున్నామనీ సమాధానం చెప్పారు. తాము ఈనాటికీ సీజను మొదటవేసినధరలనే చేస్తామని ఐ. యల్. టి. డి. కంపెనీ ప్రతినిధులు చెప్పుతున్నారు కాబట్టి గ్రేడ్ నిర్ణయం విషయంలో ఏదైనా పొరుకు అక్రమం జరుగుతున్నదనుకుంటే దాని విషయమై తేల్చటానికి ప్రభుత్వం తరఫున గ్రేడ్ నిర్ణయించే నిపుణులను నియమిస్తామని మంత్రిగారు చెప్పారు.

ప్రభుత్వం పొగాకు పంటకు కనీస ధరలు గ్యారంటీ చేసే సమగ్ర యత్నాన్నాట్లు చూడకుండా గ్రేడ్ నిర్ణయించే నిపుణులను నియమించటంవల్ల ప్రయోజనం వుండదని పొగాకు ప్రతినిధులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

హైద్రాబాదు అసెంబ్లీ తుది సమావేశం
సెప్టెంబరునెలలో ప్రారంభం

హైద్రాబాదు, మార్చి 31

హైద్రాబాదు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు ఈవేళ శాసన సభలో ఉపన్యసిస్తూ, వచ్చే శాసన సభా సమావేశం ఆగస్టునెల చివరిలోనో, లేక సెప్టెంబరునెలప్రారంభంలోనో జరుగుతుందన్నారు.

ఆ సమావేశం చాల తక్కువ వ్యవధిలో ముగుస్తుందన్నారు. పది లేక పన్నెండేండు రోజులు మాత్రమే జరుగవచ్చునన్నారు. దానిని వీడ్కోలు సమావేశం అని పిలువవచ్చునన్నారు. ఆ సమావేశంలో చాల ప్రధానమైన అంశాలనే తీసుకొంటామన్నారు.

వియత్నాం సమస్యపై మీనన్ పియర్సన్ చర్చలు

న్యూయార్కు, మార్చి 31

భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు కెనడా విదేశాంగమంత్రి పెర్సన్ పియర్సన్‌తో వియత్నాం పరిస్థితినిగురించి చర్చించారు. ఈ చర్చల వల్ల వారు వియత్నాం పరిస్థితిని అంచనావేయడం ఏకీభావానికి వచ్చారని తెలుస్తోంది.

జెనీవా ఒప్పందం ప్రకారం ఏర్పడిన అంతర్జాతీయ అజమాయిషీ సంఘంలో భారత కెనడా, పోలండ్ దేశాలున్నాయి. ఆ ఒప్పందం ప్రకారం ఉత్తర దక్షిణ వియత్నాంలలో ఎన్నికలు జరగవలసి వుంది. కాని ఇందుకు దక్షిణ వియత్నాం కలిసి రావడం లేదన్న విషయం పాఠకులకు విదితమే.

నెహ్రూ ప్రకటనకు కాశ్మీర్ శాసనసభ్యుల హర్షం
పాకిస్తాన్‌లో ఆగ్రహం

శ్రీనగర్, మార్చి 31

కాశ్మీర్ సమస్యపై ప్రధాని నెహ్రూ మొన్న గురువారంనాడు లోక్‌సభలో చేసిన ప్రకటనను నేడు కాశ్మీర్ శాసనసభ్యులు పలువురు కొనియాడారు.

కాశ్మీర్ శాసనసభలో బడ్జెట్‌పైన చర్చ జరిగినప్పుడు సభ్యులందరూ ప్రధాని నెహ్రూ ప్రకటనను ప్రస్తావించారు.

ప్రధాని నెహ్రూ ప్రకటన కాశ్మీర్ ప్రజా హృదయాన్ని ప్రతిధ్వనిస్తోందనీ, కాశ్మీర్ ప్రజలు ఒక నూత్న సౌభాగ్యయుగంలో అడుగిడనున్న ఈ తరుణంలో శ్రీ నెహ్రూ ప్రకటన చాలా ప్రోత్సాహజనకంగా వుందనీ వారు పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ, మొన్న చేసిన ప్రకటనలో పొందుపరచిన అంశాలన్నీ అంతమయాయి కనుక ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను యథుకుగా సాగించాలని వారు కోరారు.

చర్చకు కాశ్మీర్ ప్రధాని జవాబిస్తూ సభ్యులసూచనలను సమగ్రంగా సమాలోచించగలమని హామీ ఇచ్చారు.

'మిత్రుల' వత్తాసుకు పాక్ అభ్యర్థన

కరాచీ, మార్చి 31

ప్రధాని నెహ్రూ మొన్న గురువారంనాడు లోక్‌సభలో కాశ్మీరు విషయమై చేసిన ప్రకటనను పురస్కరించుకొని కాశ్మీరు విషయంలో తమ పక్షం ఏమిటో తెలియజేయవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం తన "మిత్రులు"ను కోరనున్నట్లు తెలుస్తోంది.

నెహ్రూ ప్రకటనవల్ల చాల తీవ్ర పరిణామాలు సంభవించ గలవని పాక్ ప్రభుత్వవర్గాలవారు భావిస్తున్నారట.

పాక్ భారతసమావేశం జరగాలని సర్దార్ ఇబ్రాహీం సూచన

పాక్-భారత తగాదాలన్నింటినీ చర్చించి పరిష్కరించుకొనడం కోసం ఉన్నత స్థాయిలో ఉభయ ప్రభుత్వాల సమావేశం జరగాలనీ, అలాగే బాగ్దాదు కూటమి, ఆగ్నేయాసియా కూటమి దేశాలుకూడా సమావేశం జరిపి చర్చించాలనీ పాక్ ఆక్రమిత కాశ్మీరు నాయకుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రాహీం నేడొక సూచన చేశారు.

కాశ్మీర్ సమస్యను వెంటనే ఐక్య

(సుగతా 2 వ పేజీలో)

మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాలకు సైతం ప్రాంతీయ సంఘాలు
ఏర్పరచటం సాధ్యంకాదని హైద్రాబాద్ ముఖ్యమంత్రి సమాధానం

హైద్రాబాదు, మార్చి 31

తెలంగాణాను వలెనే, మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాలకు సైతం ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేయాలనే కోర్కె ఆచరణ సాధ్యంకాదని హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నేడు శాసన సభలో తెలియజేశారు.

65,01,18,179 రూ॥ మొత్తాన్ని అప్రోప్రియేషను పద్దుక్రింద, సభ వారి ఆమోదానికి ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రతిపక్ష నాయకుడైన శ్రీ వి. డి. దేశపాండే, తెలంగాణాను వలెనే మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాలకుసైతం హైద్రాబాదు విభజనానంతరం ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేయాలని కోరారు.

చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారిలా అన్నారు:

ఈ ప్రతిపాదన చాలా ఆలస్యంగా చేయబడ్డది. దీనిని ఆమోదించబడుచుండే రాష్ట్రాలబిల్లులో ముఖ్యమైనమార్పులు తీసుకురావాలి. అది ఇప్పుడు సాధ్యం కాదు. అంతేగా కావాలంటే అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. ఆ సమస్య ఏర్పడ్డప్పుడు ఆ సమస్యను పరిశీలించుదాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

సరిహద్దుల విషయమై ప్రస్తావించి శ్రీ బూర్గుల ఇలా అన్నారు:

"జిల్లాను యూనిట్‌గా తీసుకోవలెనని రాష్ట్రాలపునర్వ్యవస్థీకరణ కమిషన్ సూచించింది. తాలూకాలను తీసుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. కావాలంటే, అంటికంటే చిన్నదైనా రెవిన్యూ డివిజన్‌ను యూనిట్‌గా తీసుకోవచ్చు కానిసమస్యను సడ్డబాట్లు తేలికగా జరగాలంటే, శాసనసభ్యుల మధ్యనీ కాస్త్రీ అభిప్రాయం ఉండాలి. ఏకాభిప్రాయం లేకపోతే ఇట్టి సడ్డబాట్లు కష్టసాధ్యమౌతాయి" అని అన్నారు.

తదితర సమస్యలపై ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు.

"భూసంస్కరణలను అనుసరించి విషయంలో జాగు జరగదు. కౌలుదారీ చట్టాన్ని వచ్చే ఆరు నెలలలో వీలైనంతి ఎక్కువగా అమలు జరపవలసిందిగా ప్రతిపక్ష నాయకులు కోరారు. ఆవిషయమై ప్రయత్నిస్తాం.

రాజకీయ ఖైదీల విడుదల

హైద్రాబాద్ జైళ్ళలో నేటికి 50 మంది కమ్యూనిస్టు ఖైదీలున్నారు. వీరిని విడుదల చేయాలని ప్రతిపక్ష నాయకులు కోరారు. అది సాధ్యం కాదు కాని వారికేసుల విషయాలు పునర్విమర్శించి, నిష్పక్షపాతంగా చేస్తాం.

"కిరణజనాపనిరసం కూడా కొన్ని ఒక మహాయజ్ఞ విద్యార్థులకు ఉపాధ్యాయులలో సోకర్యాలు కలిగిస్తాం. ఆ ప్రాంతాలలోని కిశాశాలలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి భవ్యత్తులో కూడా అనుబంధం నిలిపి పడటం అవసరం" అని ముఖ్య మంత్రి బూర్గుల తన ప్రసంగంలో తెలియజేశారు.

బిల్లుల ఆమోదం

ప్రశ్నోత్తరాలఅనంతరం సహకార, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఉపయోగ జరిగిన కోతితిమ్మనాల చర్చకు సమాధానం ఇచ్చారు. 5వ నుంచి డిసెంబరు, జనవరి నెలల ధరలు ఉదాహరిస్తూ 1956 జనవరిలో ధరలు 54 నాటికన్న తక్కువే వున్నాయి గనుక ఆందోళన పనిలేదన్నారు. వచ్చే నాలుగైదు నెలలలో 30-40 నేల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం విడుదలచేయ బోతూందనీ, దాని వలన ధరలను అదుపులో వుంచగలమనీ అన్నారు. యాదగిరి అనేవానికి మిల్లూ, గోడౌన్లులేవని మాటనిజమే. కాని ఒక మిల్లు యజమాని గుమాస్తాగా, ప్రతినిధిగా గోడౌన్ అద్దె చెల్లించుండేవన్నారు. రుద్రారం మిల్లు యజమాని ధాన్యాన్ని అమ్ముకొన్నట్లు సూచనగా గోడౌన్‌లో ధాన్యం తక్కువగా వున్నమాట నిజమేగాని అదే అవరణలో మరోగోడౌన్‌లో లోటుకన్న ఎక్కువే ధాన్యం వుండడంచేత చర్య తీసుకోలేదన్నారు. చెడిపోయినాయన్న ధాన్యాన్ని రూ. 80 లకు అమ్మబోవడం వేలంలో దానికి రు. 2000 లు రావడం నిజమేనన్నారు. ప్రభుత్వపు పాతిధాన్యం అమ్మడం, కొత్తిధాన్యం హెచ్చుకుడంలో కొంత తేడావుండే మాటనిజమే గాని లక్షలూ, నేలూ ప్రభుత్వానికి నష్టము రావడం అసంభవం అనీ, తెలుగువలా వస్తారాలు ఒక్క ప్రకారం జమకుకుతూంటారనీ అన్నారు. నూనె ఇంజన్లు మరాఠ్వాడాలోనే తక్కువనీ పద్ధతిపై హెచ్చు ఇవ్వడతాయనీ, తెలంగాణాలో చాలా చాలా తక్కువ ఇచ్చామనీ శ్రీ చెన్నారెడ్డి లెక్కలు చదివారు.

నూనెలు తవ్వకానికి 1953 లో తెలంగాణాకు 11 లక్షలు, మరాఠ్వాడాకు 10 లక్షలు ఇచ్చారనీ, 1954లో తెలంగాణాకు 10 లక్షలు, మరాఠ్వాడాకు 17 లక్షలు ఇచ్చారనీ చెప్పారు. నూనెగింజల, ఎరువులు మందులయిన వాని విషయమై 9 జిల్లాల తెలంగాణాకన్న 6 జిల్లాల మరాఠ్వాడాలో రెట్టింపు, రెండురెట్లు ఖర్చు పెట్టారన్నారు.

తిమ్మనాతి కోతితిమ్మనాలు త్రోసివేయడం సరఫరా వ్యవసాయం, భూసంరక్షణ పథకాల పద్దులు శాసనసభచే ఆమోదించబడ్డాయి.

తర్వాత ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన అప్రోప్రియేషను బిల్లు కన్నముందటి అప్రోప్రియేషను బిల్లూ శాసనసభ ఆమోదం పొందాయి.

భారతదేశంనుండి జపాన్‌కు కాకిరాయి

టోకియో, మార్చి 30

భారతదేశంనుండి యీ ఏడాదికి 11 లక్షల టన్నుల కాకిరాయిని దిగుమతి చేసుకోవాలని జపాను ఉక్కు, యినుము కర్మాగారాల యజమానులు సమష్టిగా నిర్ణయించుకొన్నట్లు ఆ యజమానుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఇందులో 9 లక్షల టన్నులను దిగుమతి వర్తకులద్వారా తెప్పించుకోవాలని నిర్ణయించారు.

ఆసియా, ఆఫ్రికా వాణిజ్య సమితి రాబోవు సమావేశం ఏప్రిల్ 14 నుండి బాండుంగ్‌లో జరుగుతుంది.

రాజ్యసభకు నామినేటెడ్ సభ్యులు

న్యూఢిల్లీ, మార్చి 31

రాజ్యసభలో సభ్యత్వం ముగిసిన నాలుగు నామినేటెడ్ స్థానాలలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, శ్రీమతి రుక్మిణీదేవి, ప్రొఫెసర్ ఎస్. ఆర్. మాల్కానీ, శ్రీ బి. వి. వరేర్కర్ గార్లను నామినేట్ చేసినట్లు నేడు ప్రకటన వెలువడింది.

డాక్టర్ హుసేన్, రుక్మిణీదేవి, మాల్కానీలు ఇంతకుముందు సభ్యులుగావున్నవారే. సభ్యత్వం ముగిసిన నాలుగో సభ్యుడైన మేజర్ జనరల్ సాహీ స్థానంలో మహారాష్ట్ర సాహిత్యవేత్త అయిన శ్రీ వరేర్కర్‌ను నియమించారు.

మేజర్ జనరల్ సాహీ ప్రఖ్యాత శాస్త్రవేత్త. అఖిలభారత శాంతి సంఘ ఉపాధ్యక్షులు.

తూర్పు జర్మనీ ప్రజా సైన్యం
కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంలో తొలిప్రదర్శన

బెర్లిన్, మార్చి 30

ఇక్కడ జరుగుతూన్న తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంలో, కొత్తగా నిర్మాణమయిన తూర్పు జర్మనీ ప్రజా సైనిక ప్రదర్శనం ఒకటి ఈ వేళ జరిగింది. తూర్పుజర్మనీ కొత్త సైన్యం ప్రదర్శనం జరగడం ఇదే తొలిసారి.

పార్టీ మహాసభ జరుగుతున్న ఆవరణలోకి సైనిక, నౌకాదళ, వైమానిక దళాలు కదంతొక్కుతూ వచ్చాయి.

పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉప ప్రధానీ అయిన వాల్టర్ ఉల్బ్రిక్ట్ మొదలైన పార్టీ నాయకులు ఆసీనులై ఉన్న వేదికవద్దకు, సైనిక దళాల పతాక వాహకులు వచ్చి సెల్యూట్ చేశారు.

"దేశంలో సోషలిజం నిర్మాణంలో, కార్మిక కర్షక రాజ్యాన్ని పటిష్టం చేయడంలో నూతన విజయాలను సాధించేయత్నిస్తాం"నని సైనికులందరు తరఫున వైమానికాధిపతి ప్రతిజ్ఞ చేశారు.

ఉల్బ్రిక్ట్ అందుకు అభివందన తెలిపి, సూక్షణ పరిపాలనలసిందిగా సైనికులకు విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధానికి సైనికుల తోడ్పాటు

హైద్రాబాదు, ఏప్రిల్ 1

దేశమంతటా మద్యనిషేధం ప్రవేశపెడితే, అందుకు సైనికులు కిట్టుండి వుంటారని వైమానికోద్యోగి శ్రీ అర్జున సింగ్ నేడిక్కడ చెప్పారు.

సైనిక సిబ్బంది తాగుడుకు విరక్తితో అలవాటుపడ్డారనే అపనింద చాలకాలంగా వస్తున్నదని శ్రీ సింగ్ అన్నారు. యుద్ధ సమయంలో త్రాగుడు వున్నమాట వాస్తవమేనని, కాని ఉద్యోగులలో నూటికి యాభైమంది ఇప్పుడు బొత్తిగా తాగరని చెప్పాను. నూటికి ముప్పయి లేక నల్వైమంది విందు సందర్భాలలో మాత్రమే సేవిస్తారని, అప్పుడుకూడా కొద్దిగా పుచ్చుకొంటారని శ్రీ సింగ్ తెలియజేశారు.

భారత యుగోస్లావియా దేశాలమధ్య కొత్తవ్యాపార ఒడంబడిక
యంత్రపరికరాలను ఎగుమతిచేయడానికి యుగోస్లావియా సంసిద్ధత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

భారతదేశంనుండి వస్త్రాలు, టీ, కాఫీ తదితర సరుకులను దిగుమతి చేసుకొని, అందుకు ప్రతిగా ఉక్కు, ఇనుము, తదితర యంత్ర సామాగ్రిని భారతదేశానికి ఎగుమతి చేయటానికి యుగోస్లావియా ప్రభుత్వం ఆమోదించింది. ఉభయ ప్రతినిధివర్గాలు నేడు ఈ కొత్త వర్తక ఒడంబడికపై సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక నేటినుండి అమలులోకి వస్తుంది. భారత వాణిజ్యశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ భారతదేశంతరఫున, మార్టిన్ పెట్రోనిక్ యుగోస్లావియా ప్రతినిధివర్గంతరఫున ఒడంబడికపై సంతకాలు చేశారు. యుగోస్లావియాతో లోగడ భారతదేశం చేసుకొన్న ఒడంబడిక 1954 నవంబరుతో ఆఖరైంది.

భారతదేశం ఎగుమతి చేసే సరుకులలో ప్రధానమైనవి ఇవి. వస్త్రాలు కాఫీ, టీ, ముడి ఇనుము, ముడిమాంగనీస్, మైకా, పొగాకు, సుగంధ ద్రవ్యాలు, ఉన్ని, తేలిక ఇంజనీరింగు పరికరాలు, చేనేత వస్త్రాలు.

యుగోస్లావియా నుండి దిగుమతి చేసుకునే వస్తువులలో ప్రధానమైనవి ఇవి ఉక్కు తదితర యంత్రపరికరాలు, రంగులు, ఇన్సులేటర్లు, గనులు వస్త్రాలు, బాయిలర్లు, ట్రాక్టర్లు, టర్బయినులు విద్యుత్పరికరాలు, గనుల యంత్రాలు సిమెంటు పరిశ్రమ కుపయోగపడే యంత్రాలు మొదలైనవి.

ఈ ఒడంబడిక నేటినుండి 1959 డిసెంబరు 31 వరకు అమలులో ఉంటుంది.

మారకం అంతా రూపాయలలోగాని లేక పౌనులలోగాని, ఏదీ వీలైతే దాంట్లో జరుగుతుంది.

ఒడంబడికలో సవరణ చేయని మరి రెండు విషయాలలో కూడ ఉభయ ప్రతినిధి వర్గాలు ఉత్తరాలను మార్చుకున్నాయి.

యుగోస్లావియా నుండి ఓడలను భారతదేశం కొనటానికి ఉక్కూ, సిమెంటు సామగ్రిని విరివిగా దిగుమతి చేసుకోటానికి, ఎక్కువ అవకాశాలున్నవని, ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధవహించవలసిన ఉభయ ప్రతినిధి వర్గాలు తమ ఉత్తర ప్రత్యుత్తరాలలో అంగీకారం వెలిబుచ్చారు.

బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ
విదేశాలనుంచివచ్చే సాహాయ్య ప్రతినిధులకు విసాల నిరాకరణ

లండన్, మార్చి 31

ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న బ్రిటిష్ కమ్యూనిస్టు మహాసభకు విదేశాలనుంచి వచ్చే సాహాయ్య ప్రతినిధులకు బ్రిటిష్ ప్రభుత్వం విసాలను నిరాకరించింది.

పోలెండ్, తూర్పు జర్మనీ, బల్గేరియా దేశాలనుంచి వచ్చే ప్రతినిధులకు ఇలా విసాలు నిరాకరించినట్లు నిన్న హౌస్ ఆఫ్ కామన్స్ సభలో ప్రకటించారు.

మంగుళూరుకు శ్రీ దాతార్ రాక

మంగుళూరు, ఏప్రిల్ 1

కేంద్రమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ బొంబాయినుండి ఈవేళ పుదయం మంగళూరుకు వచ్చారు. కూర్గు చీఫ్ కమిషనర్ శ్రీ అయ్యర్ ఆయనకు స్వాగతమిచ్చారు.

పశ్చిమ బెంగాల్ - బీహారు విలీనీకరణకు తిలోదకం

◆◆◆

ఎప్పుడుపడితే అప్పుడు విడిపోవచ్చుననే సూత్రానికి డాక్టరు సిన్హా వ్యతిరేకత

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 31

పశ్చిమబెంగాల్-బీహారు విలీనీకరణ ప్రతిపాదనఅమలు జరిగితే చాల ఆదర్శప్రాయంగా వుంటుందని ఇంతవరకూ చెబుతూవచ్చారు. కాని ఆ ప్రతిపాదన ఎంత త్వరగా ఆకాశానికెగిరిందో, అంతత్వరగా కిందికి వాలిపోతున్నది.

డాక్టరు రాయి ఇటీవల ఢిల్లీకివచ్చినప్పుడు ఈవిషయం తేటతెల్లమయింది. డాక్టరు రాయికి, బీహారుముఖ్యమంత్రి డాక్టరు సిన్హాకు పొసగడంలేదట.

డాక్టరు సిన్హా పూర్ణిమ మంత్రి పండిట్ పంతుకు ఇటీవల ఒక లేఖ వ్రాశారట. శాసనసభ్యులు కోరే పక్షంలో ఎప్పుడు పడితే అప్పుడు విడిపోవచ్చుననే సూత్రం విలీనీకరణ ప్రతిపాదనలో వుంది. ఒడంబడికలో ఈ సూత్రాన్ని ఒక భాగంగా భావించాలనేట్లయితే, అసలు ఈవిలీనీకరణ ప్రతిపాదననే అంగీకరించబోమని డాక్టరు సిన్హా చెప్పారట.

ఈవిషయం డాక్టరు రాయికి తెలియజేయబడింది. బీహారులో కొన్ని ప్రాంతాలు తమకు రావాలని బెంగాల్ ప్రభుత్వం కోరుతున్నది. డాక్టరు రాయి ఇక్కడకువచ్చినప్పుడు ఈ సమస్య తలెత్తి తల ఎత్తింది. పైగా పశ్చిమ బెంగాల్ ప్రజలు విలీనీకరణ ప్రతిపాదనను వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. వీటి నన్నిటిని దృష్టిలో వుంచుకొని కాంగ్రెసు నాయకులు తిరోగమించక తప్పడంలేదు.

విలీనీకరణను ప్రతిపాదించిన మహాశయులకే ఆ ఓటమి వచ్చిపెట్టబడినట్లు కనపడుతున్నది.

1956 ఏప్రిల్ 2 సోమవారం
మన్మథనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ
సప్తమి రా. 11-20
మూల రా. 10-26

విశాలాంధ్ర

సోమవారం 2-4-56

పబ్లికు వర్క్సు శాఖ పద్దుపై హైద్రాబాదు శాసనసభ చర్చలు

దుబారా ఖర్చును గురించి పలువురు సభ్యుల విమర్శ

హైద్రాబాదు, ఏప్రిల్ 1.

నేటి హైద్రాబాద్ శాసనసభలో పబ్లిక్ వర్క్సు శాఖలో దుబారా ఎక్కువ జరుగుతున్నదని పలువురు సభ్యులు ఆక్షేపించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ మేల్కోటే పబ్లిక్ వర్క్సు శాఖకు సంబంధించిన పద్దులను సభముందు చర్చకు తెచ్చారు. ఇవి మొత్తం 15 పద్దులు. రమారమి 45 కోత తీర్మానాలు ప్రతిపాదించబడ్డాయి.

శ్రీ వి. డి. దేశపాండే (ఫ్రంట్): మరాఠ్వాడాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయమై శ్రద్ధ తీసుకోలేదు. 56 - 57 లో కొత్తప్రాజెక్టులను అసలే తీసుకోలేదు. గతంలో తీసుకొన్నవి పూర్తిచెయ్యలేదు. ఇదే మంటే కంట్రాక్టర్లు రావడంలేదంటారు. కూలీలు లేరంటారు. వానికి డబ్బు కాంక్షన్ చేయడం నామమాత్రం. చెరువులు నరమ్మతువైరాచిన్న పనులను పంచాయతులు, ఇతర స్థానిక సంస్థలకు వప్పజెప్పాలి పూర్తు ప్రాజెక్టుకు కేటాయించిన ధనం చాల తక్కువ. ఇది ఆందోళనను తగ్గించడానికే తప్ప అసలు పని జరపడానికి కాదు.

గృహ నిర్మాణ నిధిలో అత్యధిక భాగం హైద్రాబాదు, సికింద్రాబాదులలో ఖర్చుచేస్తున్నారు. తెలంగాణా, మరాఠ్వాడా, కర్నాటకాలలో కొత్తవాని మాట ఎల్లావున్నా ఇది పరకటి వాని మరమ్మతులకు కూడా అశ్రద్ధ చేస్తున్నారు.

బన్సూరా ప్రాజెక్టు తయారయింది. కాని ఆ ప్రాంత భూముల అభివృద్ధికై శ్రద్ధ చూపడంలేదు విద్యుద్యంత్రాలు కొనడంలో శ్రద్ధ మాపక బలహీనమైనవీ, అనవసరమైనవీ కొన్నట్లు వార్తలు తెలుస్తున్నాయి. అటువంటి స్థితి ఎందుకు కలిగింది ?

శ్రీ ఎ. గురువారెడ్డి (ఫ్రంట్) నిజాంసాగర్ ప్రాజెక్టు కాలవలలో పూడికలు లేకుండా చేయాలంటే అటు ప్రజల సహకారము తీసుకోవడం లేదు. కేటాయించిన డబ్బంతా ఖర్చుచేసి దానిని బాగుచేయించడము లేదు. కాలవల క్రింద నీరునివ్వడానికి పోలెదంత వసూలు చేస్తున్నారు చెరువులు వగైరా మరమ్మతులు చేయవలసి వచ్చినప్పుడల్లా లెవల్ తగ్గించడం ఒక పరిపాటి అయింది. దీనివలన ఎన్నో ఏళ్ళనుంచి ఆయా చెరువుల క్రింద సాగవుతున్న భూముల్ని పడావా పెట్టవలసివస్తూంది. గండిపడ్డ చెరువుల్ని ప్రభుత్వం బాగు చేయించడంలేదు. హైద్రాబాదు నగరంలో నీటిసరఫరాసర్కారాలేదు. కొన్ని ప్రాంతాలలో అసలు నీరు రావడమే లేదు. అయినా కనీసపు నీటి పన్ను తీసుకుంటున్నారు. అదెందుకు ? వరంగల్ - సిద్ధిపేటల మధ్య రోడ్లు వెయ్యడానికి 25 ఏళ్ళక్రితం ఏర్పాట్లు జరిగాయి. రోడ్డువేయడం ఇంతవరకు జరగలేదు. ఈ ఏడాది బడ్జెట్ లో కూడా ఏమీలేదు ? ఎందుచేత ?

శ్రీ ఆర్. బి. దేశముఖ్ (యు. పి. పి.) ఈ అయిదేళ్ళలోనూ మరాఠ్వాడాలో ఫలానా రోడ్లు, బిల్డింగులు ప్రాజెక్టులు కట్టామని చెప్పండి. జాల్నా - నాందేడ్ రోడ్డు వెయ్యడానికి డబ్బు శాంక్షనయింది. పని జరగలేదు. మంత్రులు హామీలిచ్చారు. పనిమాత్రం జరగలేదు. కాకతీయానదిమీద రెండు చోట్ల బ్రిడ్జీలు కట్టకవదలడంవలన హింగోలీ జాంతారోడ్ నేసినది కూడా వర్షాకాలంలో పూర్తిగా నిరుపయోగంగా వుంది. గంగాఖేడ్ లో ముళీమీద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాట్లకు 2 లక్షలు శాంక్షన్ చేశామన్నారు. కాని ఇంతవరకు ఇంజనీర్లు వెళ్ళిదానిని చూడలేదు. సాధ్యమో కాదో తెలీదు. సాధ్యం కాకుంటే ఆధనం మరొకదానికుపయోగించుకోవచ్చు. అదేదో తేల్చండి. పర్భనీ జిల్లా కేంద్రం. జంక్షన్, పెద్దమార్కెట్ కేంద్రం. మునిసిపాలిటీ నగరంలో విద్యుత్సరఫరాకోసం లక్షరూపాయి లివ్వడానికి సంసిద్ధత తెలిపింది. కాని వారి విషయం పట్టించుకోడం లేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఫ్రంట్) పాతకాలంనాటి చెరువులు వెంటనే మరమ్మతులు చేసి, దాని క్రింద భూముల సాగు మొండి పడకుండాచూడాలి. కొండాపురంచెరువు మరమ్మతుకు 93 వేలు శాంక్షన్ చేశామన్నారు. చివరకు దానిని తగ్గించి 7 వేలకు స్థిరపరిచారు. చెరువు కట్ట మరమ్మతులు మానినా, కట్టుతీసినా అంతి నీరూ సస్లయిఅవుతుందనీ, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంచేత అది అర్థంకాదనీ రాయబారం వెళ్ళిన వారికి చెప్పాము. కాని తీరా వారి సాంకేతిక పరిజ్ఞానంమీద నమ్మకం వుంచుదామనుకొనే సరికి 8 నేల ఎకరాలలో 600 మాత్రం సాగుఅయ్యేటట్లు లేదంది. ఈ సాంకేతిక విద్యా నేర్పులు లెక్కలు పెట్టడంలో తప్పులు హెచ్చువాగాగ్రామసహకార ప్రాజెక్టుపని ప్రారంభించకాగానే వర్తకులు ఇనుమూ, సిమెంటు దొంక బజారుకు చేరేశారు. ఈ విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎల్లందు - ఖమ్మం కమువు రోడ్డును 2 మైళ్ళ దూరం తగ్గించేటందు కంటూ అసలు గ్రామాలతో సంబంధం లేకుండా అడవు గ్లోంచి వేస్తున్నారు. ఇది అర్థంలేని పని. ఖమ్మం వాగుమీద బ్రిడ్జి కిల్వర్టు చాల పొట్టిగా వుండడంచేత ప్రమాదాలు హెచ్చుగా జరుగుతున్నాయి. దానిని ఎత్తు చెయ్యాలి.

'మురాత్వాడా అనాథ శిశువు'

శ్రీ రామారావు జొన్నగంకర్ (ఫ్రంట్): మరాఠ్వాడా దిక్కుదీక్షలేని అనాథశిశువు అయింది.

శ్రీ గోపిడి నరసారెడ్డి (యు. పి. పి.): నిర్మల తాలూకాలో సువర్ణ మొదలయిన ప్రాజెక్టులసంగతి ఏమయిందో తెలియదు. కంట్రాక్టుపద్ధతి ఈ పనుల్ని దిగతీస్తూంది. దీనిని బొంబాయిలో రద్దుచేశారు. ఇక్కడెందుకు చేయకూడదు? అదే చేయగలిగితే చరిత్రలో మీపేరు శాశ్వతం వుండిపోతుంది. నిజామాబాదు కలక్టరాఫీసులోని మసీదుమరమ్మతులు, నిర్మాణం కోసం ధనం కేటాయించారు. అయితే ఇతర మతాలవారి మందిరాల మాటేమిటి ?

శ్రీ ఉద్ధవరావు పాటిల్ (యు. పి. పి.) మరాఠ్వాడాలో పెద్దప్రాజెక్టుల కవకాశం లేదు. ఉన్నదొక పూర్ణా మాత్రమే. దాని ఖర్చంతా 8 కోట్లు. ఇతర ప్రాంతాలలో పోల్చినప్పుడు ఖర్చు జరపవలసిందే నా విజ్ఞప్తి. ఫీడ్, నాందేడ్ లలో కొద్ది చెరువులున్నాయి. మిగతా జిల్లాలన్నింటా నూతులవల్లనే సాగు. ఈ విధంగా సాగయ్యేది నూటికి 20 వంతులకు మించదు. దేశం మొత్తం మీద చూస్తే వ్యవసాయంపైన భూమిలో నూటికి 14.5 వంతులు నీటి సాగులో వుంది. ఈ తేడా గమనించతగివుంది. రెండో ప్రణాళిక పరిశ్రమల ప్రణాళిక అసలు సాగు సౌకర్యాలు లేనిచోట పరిశ్రమలకు చోటేది ? కనుక మరాఠ్వాడాలో మైనర్ ప్రాజెక్టులకు ప్రాముఖ్యత యివ్వండి. ఇదివరకే ప్రారంభించిన పనులు కొనసాగించేటందుకు మరాఠ్వాడాకు 14 లక్షలు కేటాయించారు. అసలు కొత్తవాటి విషయం ఈ ఏడాది వదిలారు. ఇది అన్యాయం కాదా ? ప్రస్తుత విధానమే కొనసాగిస్తే రెండు నెలలలో గ్రామాలలో ప్రజలు తిండీ, పని లేక వీధులు పట్టవలసివస్తుంది. బెండర్ల ఎవరూ తీసుకోడం లేదనీ, పనివారు దొరకడం లేదనీ చెప్పి ప్రభుత్వ సమాధానాన్ని నమ్మలేము.

హైద్రాబాద్ నగరంలోనే విద్యుత్ సరఫరాకు అధికం ఖర్చు చేస్తున్నారు. జిల్లాలకుచాలఅన్యాయం చేస్తున్నారు. నగరంలో నీటి సరఫరాకు 3 లక్షలుపైగా ఖర్చుచేస్తున్నారు. అయినా నీరు దొరకడమే లేదంటున్నారు. అసలు జిల్లాలలో నుంచినీటి సరఫరాను సౌకర్యాల మాటే ఎత్తుకోడమేలేదు.

పోలీసుల లంచగొండితనం ఇప్పటికీ బయటపడుతుంది. లంచం ఇస్తేగాని కంట్రాక్టు దొరకదు. బిల్లుప్యాసవదు. జరిగినపనిని పరిశీలించరు. ఇది జాగ్రత్తగా నిర్మూలించవలసినపని.

పూర్ణా విషయమై మంత్రిగారొక ప్రకటన చేయాలని నాకోరిక.

శ్రీ పాగ పుల్లారెడ్డి (కాం): గద్వాల తాలూకాలోని రాజోలిబండ ప్రాజెక్టు పని ప్రథమ ప్రణాళికలో 4 కోట్ల 39 లక్షలు శాంక్షన్ చేశారు. ఖర్చు 2 కో. 23 లక్షలు ఖర్చుచేశారు. ఆంధ్ర ప్రభుత్వం అడ్డుపెట్టడంచేత పని ఆగిందనీ, ప్రస్తుతం ఒడంబడిక కుదిరిందనీ రాజప్రముఖ్ ప్రసంగంలో అన్నారు. పనికోసం ఈ ఏడాది 50 లక్షలు కేటాయిస్తామన్నారు. కాని బడ్జెట్ లో ఒడంబడిక కాలేదనీ, పనిఆగిందనీ అంటున్నారు. ఏది నిజం. రెండేళ్ళనుంచి ఒడంబడిక ఏలజరగలేదు. వెంటనే జరపాలి. ఈ ప్రాజెక్టు ప్రాంతం మైనూరులోకి పోతుంది. మరల పేచీలు రాకుండేటందుకువారితో చర్చలువెంటనే ప్రారంభించాలి.

గద్వాల 18 వేల నగరం. గతంలో విద్యుత్తు సరఫరావుంది. జనరేటర్లతో విద్యుత్తు పోయింది. ఇప్పుడు అంతకంటే చిన్న పట్టణాలకు విద్యుత్తు సప్లయి చేస్తున్నారు. కాని గద్వాలను వదులుతున్నారు. అది అన్యాయం. జోగ్ జలపాతం విద్యుత్తు కర్నూలు వరకు వచ్చింది. దానిని ఆలంపూర్, గద్వాలకు తేవడం సులభం.

రాజోలిబండ ప్రాజెక్టు చెరువు ఏర్పడే 70 వేల ఎకరాల భూగాన్ని రాయచూర్, మాన్వీ తాలూకా భూగాన్ని గద్వాల తాలూకాకుఇచ్చేటట్లు వెంటనే ప్రయత్నాలు చెయ్యాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నా.

శ్రీ వి. డి. దేశముఖ్ (ఫ్రంట్) మరాఠ్వాడా అభివృద్ధికి జరగవలసిన పని జరగలేదు. ప్రభుత్వం అశ్రద్ధకు అసమ్మతి తెలుపుతున్నా. చర్చ జరుగుతూంది.

కాంగ్రెసువారిని విస్మయపరచిన పంచాయితీల ఎన్నికలఫలితాలు

ఖమ్మం తాలూకా ప్రజల తీర్పు

(విశాలాంధ్ర విలేఖరి)

ఖమ్మం, మార్చి 1

ఖమ్మం తాలూకాలో ఇప్పటికి జరిగినవాలుగుపంచాయితీబోర్డుఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులు నలుగురు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు. ముఖ్యంగా వెంకట్రాయపాలెం, కొణిజర్ల గ్రామాల ఎన్నికల ఫలితాలు ఇచ్చటి కాంగ్రెసు వర్గాలకు విస్మయం కలిగించాయి.

కాంగ్రెసు కంచుకోటలని ప్రచారం చేసిన ఈ రెండు పంచాయితీల ఎన్నికల్లో కాంగ్రెసు డిపాజిట్టులను కూడ పోగొట్టుకొన్నది. ఈ రెంటికీ ఎన్నికలు నిన్న జరిగాయి. ఓట్లు లెక్కింపు కూడా నిన్ననే పూర్తయింది.

కొణిజర్లబోర్డులోని మొత్తం నాలుగు స్థానాల్లోంచి మూడింటిలో కమ్యూనిస్టు అభ్యర్థులు విజయం పొందారు. నాల్గవ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికయాడు. గెలిచినవారిలో శ్రీయుతులు లాజర్, సామినేని నారాయణ, సాధు లక్ష్మి కాంతయ్యగారలు కమ్యూనిస్టు అభ్యర్థులు.

పెట్టుబడులతో గ్రామంలో పలుకుబడి సంపాదించిన పాహుకారు ఒకాయన కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేశాడు. ఈయనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ లాజర్ అనే వారి జనుని నిలబెట్టింది. శ్రీ లాజర్ మెజార్టీ ఓట్లతో గెలుపొందారు.

గెలిచిన ఒకేఒక కాంగ్రెస్ అభ్యర్థి కూడా బాధపడటం గమనార్హం. ఈయన పోలీసుపటేలు ఉద్యోగంలో నలుగురినోట్లో నానేదానికన్న అహంతంగా పంచాయితీబోర్డు అధ్యక్షపదవి సంపాదించ వచ్చనే ఆశతో 'పాడికుండ' లాంటి పటేలు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి పోటీచేశాడు. కాని కాంగ్రెస్ మెజార్టీ సంపాదించకపోవడంవల్ల 'పాడికుండ'ను ఒలకబోసుకున్నాననివిచారిస్తున్నాడు. మరోవిశేషమే మంటే కాంగ్రెసువారు డబ్బు యిచ్చి కొందరు ఓటర్లను తమ "స్వంతం" చేసుకున్నారు. వీరంతా కమ్యూనిస్టు అభ్యర్థులకు ఓట్లువేయటమేగాకుండా కాంగ్రెసువారిచ్చిన డబ్బును కమ్యూనిస్టు అభ్యర్థుల ఎన్నికల నిధికింద జమకట్టించారు.

వెంకటాయపాలెం పంచాయితీ బోర్డులోని మొత్తం ఆరు స్థానాలలో కమ్యూనిస్టు అభ్యర్థులే విజయం పొందారు. కాంగ్రెసుకు ఒక్కసీటయినా రాకపోగా ఒక స్థానిక డిపాజిట్టుకూడా పోగొట్టుకున్నది.

మార్చి ఆరువారంలో ఖమ్మం తాలూకాలో ఎన్నికలు ప్రారంభమయాయి. కాంగ్రెసుకు వ్యతిరేకంగా ముత్తగూడెం, ఏదులాపురం ప్రజలు తొలితీర్పునిచ్చి తమతమ పంచాయితీ బోర్డులో ఒక్కొక్క కాంగ్రెసు అభ్యర్థికి డిపాజిట్టు దక్కకుండాచేసిన విషయం పాఠకులకు తెలుసు.

బొంబాయి నగర ఉప ఎన్నికలు

సంయుక్త వాదుల తరఫున అభ్యర్థులపేర్లు ప్రకటన

బొంబాయి, మార్చి 31

సంయుక్త మహారాష్ట్ర పరిషత్, సంయుక్త మహారాష్ట్రకు అనుకూలుర్నైన కాంగ్రెసు వాదుల సమిష్టి ఎన్నికల కమిటీ, బొంబాయి నగరంనుండి బొంబాయి శాసనసభకు జరిగే ఉప ఎన్నికలలో పోటీ చేయడానికై తొమ్మిదిమంది అభ్యర్థులను నామినేట్ చేసింది. బొంబాయినగరంనుండి శాసన సభకు తొమ్మిదిమంది సభ్యులను ఎన్నుకోవలసివుంది.

నామినేట్ చేయబడిన అభ్యర్థులలో బొంబాయి మాజీ ఉపమంత్రి డాక్టరు నరవానే ఒకరు. బొంబాయి నగరంతోసహా ఐక్య మహారాష్ట్రను నిర్మించాలనే సమస్యపై ఆయన లోగడ రాజీనామా చేశారు. ఇప్పుడు సంయుక్త మహారాష్ట్రకు అనుకూలుర్నైన కాంగ్రెసు వాదులకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. నామినేట్ చేయబడిన తక్కిన ఎనిమిదిమంది సభ్యులు బొంబాయి నగర సమస్యపై శాసనసభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు.

ఇండియా ఉక్కుకర్మాగారాలు

ద్వితీయప్రణాళిక చివరి దశలో ఉత్పత్తి ప్రారంభిస్తాయట

రాయపూరు, మార్చి 31

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడిక్కడ మాట్లాడుతూ భిలాయ్, దుర్గాపూరు, రూర్కెలాలలో నిర్మించదలచిన ఉక్కు కర్మాగారాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి భాగంలో పడిపడిగా ఉత్పత్తి ప్రారంభిస్తాయనే ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ కృష్ణమాచారి భిలాయివెళ్ళి రష్యా సహాయంతో అక్కడ నెలకొల్పనున్న ఉక్కు కర్మాగార ప్రదేశాన్ని తనిఖీచేసి వచ్చారు. వచ్చే అయిదు సంవత్సరాలలో కొత్తఉక్కు కర్మాగారం ఏదీ స్థాపించబడదని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పుడు తలపెట్టిన మూడు కర్మాగారాలను పూర్తిచేయడానికై ప్రభుత్వం తన యావత్శక్తిని, శక్తిని కేంద్రీకరిస్తుందన్నారు.

భిలాయి ఉక్కు కర్మాగారానికి సంబంధించిన తుది నివేదిక మంజూరు అయిందని, 1958 చివరి భాగంలో ఆ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభించగలదని తెలియజేశారు.

సోవియట్ ఉపప్రధాని మికోయాన్‌తో ఢిల్లీలో తాను ఇటీవల జరిపిన సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ, సంభాషణలు చాల ఆహ్లాదకరంగా వున్నాయని, రష్యా - ఇండియాల నడ్య వ్యాపార సంబంధాలను అభివృద్ధి పరచడానికి ఖచ్చితంగా తోడ్పడగలవని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

కాశ్మీర్ సమస్య

(1 వ పేజీ తరువాయి)

రాజ్యసమితి మహాసభకు నివేదించాలని ఆయన పాక్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మరొక నాయకుడు గులాం అబ్బాస్ ప్రధాని నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పాక్ ప్రభుత్వం నెహ్రూ ప్రకటనను అంగీకరించడమో లేదా వెంటనే అటో ఇటో తేల్చుకొనడమో చేయాలన్నారు.

కాశ్మీర్ విముక్తి సంఘటన అధ్యక్షుడు అమీనుద్దీన్ వ్యాఖ్యానిస్తూ భారత ప్రధాని సవాలు నదుకొనడానికి పాక్ ప్రజలంతా సమైక్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

మాట తప్పిన దేశంమీద బల ప్రయోగం చేయకుండా వూరుకొనడం ఏమీ సబబుగాలేదని జమైల్ ఇస్లామీ నాయకుడు మౌలానా మౌదుదీ వ్యాఖ్యానించారు.

పాక్ విదేశాంగ మంత్రి బెదిరింపులు

లాహోరు, మార్చి 31

కాశ్మీర్ సమస్య పరిష్కారానికై అవసరమైతే ఎంత త్యాగం చేయటానికైనా పాకిస్తాన్ సిద్ధపడాలని పాకిస్తాన్ విదేశాంగమంత్రి హామీదుల్ హక్ చౌదరి నేడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం ఇవ్వాలి. కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోటానికే యత్నిస్తున్నాం. కాశ్మీర్ సమస్యపై భారత ప్రధాని నెహ్రూ ఈ మధ్యనే చేసిన ప్రకటన మోసంతో కూడివుంది.

"అమెరికాకు, మనకు సిద్ధాంత రీత్యా సన్నిహితత్వముంది. కనుకనే మనము స్నేహితులుగా ఉన్నాం. సోవియట్ సిద్ధాంతం పాకిస్తాన్‌కు నచ్చదు"

గజ్నఫరలీఖాన్ వ్యాఖ్య

బొంబాయి, మార్చి 31

కాశ్మీరునుంచి పాకిస్తాన్ సేనలను ఉపసంహరించడం అంటే జనవాక్య నిర్ధారణకు ఒకరకంగా ప్రాథమిక చర్యలను చేపట్టడంలాంటిదనిభారత దేశంలోని పాక్ హైకమీషనర్ రాజా గజ్నఫరాలీఖాన్ ప్రధాని ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఇలాంటి ప్రాథమిక చర్యలను గురించి సంప్రదించడానికి పాకిస్తాన్ ఎన్నడూ వెనుకపడలేదన్నారు.

ఉభయ దేశ ప్రధానులూ త్వరలోనే సమావేశమై కాశ్మీరు సమస్యను చర్చించాలని ఆయన సూచించారు.

కాశ్మీరు తమదేనని పాకిస్తాన్ ఎన్నడూ వాదించలేదనీ, వారుకోరేదల్లా తటస్థపర్యవేక్షణకింద కాశ్మీరుప్రజాభిప్రాయాన్ని నిర్ధారణ చేయాలనేదేనని ఆయనఅన్నారు. ఉభయదేశాలప్రతికలవారూ ఒకరినొకరు అర్థంచేసుకొని ఈ విషయంలో సరస వాతావరణాన్ని సృష్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడ మార్కెట్ ధరల సమీక్ష

మార్చి 26 నుండి 31 వరకు

విజయవాడ, ఏప్రిల్ 1

వెండి, బంగారం

ఈవారం పెరిగిన వెండి బంగారం ధరలు యథాతథంగా నిలబడి ఉన్నవి.

ధాన్యం, బియ్యం

ఈ వారంలో బియ్యం, ధాన్యం ధరలు కొంచం తగ్గు ముఖంలో కొచ్చాయి. ప్రభుత్వం ధాన్యం, బియ్యం కొనడంతో పెరిగిన ధరలు సింగిల్ రాయింటు టాక్సు రాష్ట్ర ప్రభుత్వం విధించడం మూలంగా కొంచం తగ్గనారంభించాయి.

అపరాలు

ఈ వారంలో అపరాలు ధరలు కొద్ది వ్యత్యాసంతో నిలకడగా ఉన్నాయి. అని చెప్పవచ్చు. ఉల్లిపాయలు ధర పడిపోయింది. వెల్లుల్లి ధర కొద్దిగా పెరిగింది.

వేరుశనగపప్పు, నూనె

ఈవారం మొదటి భాగంలో తగ్గుముఖంలో యున్న ధరలు వారాంతంలో కొంచం పెరగనారంభించింది. కొబ్బరికాయల ధర కొంచెం తగ్గింది. పసుపు, సంబారాలు కొంచెం లేడాతో స్థిరంగానే ఉన్నాయి.

మొత్తం మీద ఈ వారం ధరలు నిలకడగానే ఉన్నాయి.

పరుగు తగ్గుతూ తానే దట్టించుకునే తుగ్రాకీలను భారతదేశంలో ప్రవేశపెట్టే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని మహావీరత్యాగి అన్నారు.

అమ్మకం పన్ను సవరణ బిల్లుకు హైద్రాబాదు శాసనసభ ఆమోదం

జీవితావసరాలపై పన్నులు విధించరాదని ప్రతిపక్షనాయకుని వాదన

హైద్రాబాద్, మార్చి 29

నేడు హైద్రాబాద్ శాసనసభ అమ్మకంపన్ను సవరణ బిల్లును ఆమోదించింది. జీవితావసర వస్తువులపై పన్ను విధించే విధానాన్ని ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. డి. దేశపాండే ఖండించారు.

నేడు మధ్యాహ్నం గం. 1-30 లకు హైద్రాబాద్ శాసనసభ సమావేశం అయింది. వెంటనే జనరల్ సేల్స్ టాక్స్ సవరణ బిల్లును చర్చకు తీసుకొంది.

శ్రీ వి. డి. దేశపాండే (ఫ్రంట్) ప్రసంగిస్తూ విలాస వస్తువులపై పన్ను పెంచినా, సామాన్యావసరాలపై పన్ను వేయరాదన్నారు కిరోసిన్ సాధారణ ప్రజ వాడే వస్తువనీ దానిమీద పన్ను కట్టింపు చెయ్యడం అన్యాయమనీఅన్నారు. చపాతీలు, రొట్టెలు వగైరాలమీద ప్రభుత్వం పన్ను వేయదలచడమే ఘోరమనీ, అది ఆహారం ధర పెరగడానికి తోడ్పడుతుందే తప్ప పన్ను ఏలా వసూలవుతుందో అర్థంకాదనీ ఆయన అన్నారు. ఏవిధంగానైనా పన్ను వసూలే చేయాలనే ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ, బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు.

శ్రీ వి. బి. రాజు (కాం) ప్రసంగిస్తూ రెండో ప్రణాళికకు కావలసిన ధనాన్ని కూర్చుకోనేందుకు కొత్త పన్నులు కావాలన్నారు. సోవియట్ ఆర్థికవిధానంలోగూడ ప్రజావసర వస్తువులమీద హెచ్చే. కనక ఈ విషయంలో కంగారవసరంలేదన్నారు. అయినా ఆర్థిక మంత్రి పన్నుకు ఎన్నుకొన్న వస్తువుల విషయంలో తమ కభ్యంతరం వుండదన్నారు. చేనేత గుడ్డ, కిరోసిన్ మొదలయిన వాటిమీద పన్నులు వేయడం సముచితం కాదన్నారు. లాంతేలు మొత్తంమీద పన్ను వేయడంద్వారా అధికాదాయం తీసివచ్చునన్నారు కొన్ని వస్తువులపై పన్ను వేయడం, కొన్నిటికి మినహాయించడం, కొన్నిటికి ఒకరేటు, మరికొన్నిటికి మరో రేటు - ఇదంతా లెక్కల పుస్తకాలు పెరగటానికి తోడ్పడుతూందనీ, దానికి బదులు చేసిన వ్యాపారంమీద పన్ను వేయడం వసూలు చేయడం సులభమనీ అన్నారు.

శ్రీ కె. చిన వెంకట్రామారావు (ఫ్రంట్) ప్రసంగిస్తూ ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ పేరుతో సాధారణ ప్రజల జీవితావసరాలను దుర్భరం చేయడం న్యాయంకాదన్నారు. సోవియట్‌లో జీతాలస్థాయి మాదకుండా అక్కడ పన్నుల్నిమాత్రమే ఉణాహరించడం అర్థంలేని వాదంఅన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ చర్చలకు సమాధానం ఇస్తూ చేనేత, కిరోసిన్, పల్లంమీద పన్ను హెచ్చించడం మానివేస్తామన్నారు. ధనం అవసరమైనా పోయేటప్పుడు తాము అనవసరంగా అపకీర్తి పాలవడం ఎందుకనీ, ముగ్గు ఏడాది వచ్చే ప్రభుత్వమే వాటిమీద చేసుకోనిమ్మనీ అన్నారు.

బిల్లు వాగీ చర్చలు విశేష వాగ్వాదంతో నిమిత్తం లేకుండా త్వరలోనే పూర్తి అయ్యేయి.

మూడవ పఠనంతో బిల్లు శాసన సభ ఆమోదం పొందింది.

అమోయ్‌పై చాంగ్ ముఠా దాడులు

హాంకాంగ్, మార్చి 31

అమోయ్ మున్నగు దీవులమీద చాంగ్ ముఠా ఫిరంగిగుళ్ళు కురిపించడంవల్ల ఆరుగురు మరణించారనీ, నలుగురు గాయపడ్డారనీ నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

విజయవాడ స్టేషన్‌కు కొత్త బ్రాడ్ గేజి ప్లాట్‌ఫారం

విజయవాడ, ఏప్రిల్ 1

విజయవాడ రైల్వేస్టేషన్‌లో కొత్త బ్రాడ్‌గేజి ప్లాట్‌ఫారానికి నేటి ఉదయం రాయపురం రీజినల్ ఇంజనీరు శ్రీ యమ్. ఓ. చాకో ప్రారంభోత్సవం చేశారు. ఇదివరకు గుంటూరువైపు, మచిలీపట్నంవైపు పోయే రైళ్ళు ఆగే మీటర్‌గేజి ప్లాట్‌ఫారం స్థానంలో యీ కొత్త బ్రాడ్‌గేజి ప్లాట్‌ఫారాన్ని నిర్మించారు.

నేటి ఉదయం ఢిల్లీనుంచి వచ్చిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ కొత్త బ్రాడ్‌గేజి ప్లాట్‌ఫారంపై ఆగింది. ఇప్పటివరకు కలకత్తా మెయిలు, గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ బ్రాడ్ గేజి లైనులో భాళీలేకపోవడంవలన బౌంటర్‌సిగ్నల్స్ వద్దనే ఆగిపోవలసి వస్తున్నది. ఈ రైళ్ళు అక్కడ భాళీలేనప్పుడు కొత్త బ్రాడ్‌గేజి ప్లాట్‌ఫారంపైన ఆగవచ్చు. బ్రాడ్‌గేజి రైళ్ళు రాకపోకల ఆలస్యం కొంతవరకు తగ్గడానికితోడ్పడుతుంది. మీటర్‌గేజి రైళ్ళు ఆగడానికి నేరే ఒకప్లాటండ్ ప్లాట్‌ఫారం నిర్మించారు.

విజయవాడ రైల్వేస్టేషన్ రిమోడలింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జె. హారిస్ స్టేషన్ రిమోడలింగ్‌కు ఆదినుంచీ తీసుకున్న చర్యలనుగూర్చి వివరించారు.

రీజినల్ ట్రాఫిక్ సూపరింటెండెంట్ శ్రీ డి. బి. పటేల్, డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ సూపరింటెండెంట్ యస్. చార్యులు, డిస్ట్రిక్ట్ మెకానికల్ ఇంజనీరు యం. నరసింహారావు, శ్రీ డబ్ల్యు. డి. క్రాస్‌గార్లు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

విజయవాడనుండి మచిలీపట్నానికి విజయవాడ నుండి రాజమండ్రివరకూ వెళ్ళే రైళ్ళు రాకపోకలను కంట్రోలు చేసే పద్ధతి మార్చి 31 వ తేదీ అర్థరాత్రినుండి అమలులోకి వచ్చిందని రైల్వే అధికారులు తెలిపారు.

సంపాదక లేఖలు

మెట్ట ప్రాంతాలలో ఎరువులు, తక్కావీ అప్పుల సమస్యలు

మహాశయా !

కృష్ణా జిల్లా మెట్టప్రాంతంలో రైతాంగం యొక్క పరిస్థితి ఈసంవత్సరం చాల కటకటగా వుంది. అసలు చెఱువులక్రింద వరిసాగే చాల తక్కువ. వర్షాలు కురిసినాయి; భుక్తికి సరిపడనైనా ధాన్యం పండుతుందని ఆశతోవున్న రైతాంగానికి వరిచేలు ఈతకొచ్చిన తరువాత కురిసిన అధికవర్షాలవల్ల, తుపాను గాలులవల్ల వరిపైరు పూర్తిగా దెబ్బతిని యే కొద్ది గ్రామాలలోనూ మినహా చెఱువుల క్రింద మాగాణి యకరానికి 3,4 బస్తాలకంటె ఎక్కువ పండలేదు. ఆ విధంగా రైతాంగానికి ఖర్చులు కూడా గిట్టుబాటుకాని పరిస్థితి ఏర్పడింది. మరపాలాల్లో వేసిన రెండవ పైరు జనుము వగైరా పూర్తిగా పురుగుపట్టి పశుగ్రాసంకూడా కరువై పోయింది.

ఇక ప్రతి సంవత్సరం రైతుల జీవనోపాధికి ఉపయోగపడుతున్న మిర్చి తోటలు పూర్తిగా ధ్వంసమైనాయి. మిర్చి తోటలపై పెట్టిన పెట్టుబడులలో ఏ కొద్ది భాగంకూడా రైతుకు చేతికి రాలేదు.

ఇక వర్జీనియా పొగాకు పరిస్థితి చెప్పనవసరమే లేదు. ఐ. యల్. టి. డి; బి. టి. ఐ మొదలైన విదేశీ గుత్తకంపెనీల యాజమానుల దయాదాక్షిణ్యంపై రైతుల పరిస్థితి ఆధారపడివుంది. మొదట్లో మొదటిరకం పొగాకు, 700, 800 వేసిన కంపెనీ యజమానులు రాను రాను 300 వరకూ కూడాతగ్గించివేసి యిస్తమైతే ఇవ్వండి లేకపోతేపొండి అనే పద్ధతిలో కడుపు నిండిన దేరంగా పొగాకు రైతాంగాన్ని దోచుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్కువ ఆదాయాన్ని చేకూర్చే ఈ పొగాకు రైతాంగంయొక్క గర్గోలను ఆలకించి ఈ గుత్త కంపెనీల యజమానుల కబంధ హస్తాలనుండి రైతాంగాన్ని కాపాడుటకు ఎందువల్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకు రావడం లేదో అర్థం కావడంలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కదిలి పొగాకు రైతాంగాన్ని ఆదుకొనకపోతే పొగాకు రైతాంగం చాల విపరీతమైన నష్టాలకు గురికావలసి వస్తుంది. ఈ గుత్తాధిపతులను అదుపులో పెట్టాలంటే ప్రభుత్వమే కొంత పెట్టుబడి పెట్టి రైతులవద్దనుండి న్యాయమైన ధరకు సరుకునంతాకొని స్టాకు చేసి విదేశాలకు ఎగుమతిచేస్తే, రైతాంగం ఈ ప్రమాదంనుండి బయట పడతారు; ప్రభుత్వానికి కూడా చాలా లాభం వస్తుంది. కావున ఆంధ్రప్రభుత్వం ఈ విషయంలో ఎక్కువ చొరవ తీసుకోవలసివుంది.

మొత్తంగా చూస్తే మెట్టప్రాంతం యొక్క రైతులస్థితి ఈ సంవత్సరం చాల అధ్వాన్నంగావుంది. సంవత్సరం పొడుగునా తమ గ్రామ పశువుల గ్రాసానికి కావలసిన పెట్టుబడులు, ముందు సంవత్సరానికి వ్యవసాయ పెట్టుబడులు వెతుక్కోవలసిన క్లిష్టపరిస్థితిలో పడ్డారు. అప్పులేమో దొరకడంలేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రైతాంగానికి గత సంవత్సరం యిచ్చిన ఎరువుల అప్పులను తక్కావీ అప్పులను వచ్చే సంవత్సరానికి వాయిదా వేయకపోతే మెట్టప్రాంతం రైతాంగం చాలా సంకట పరిస్థితిలో పడతారు. ఒక రైతు ఈ విషయాన్ని గురించి చెపుతూ, ప్రభుత్వం అప్పు వసూలుచేస్తే "పుర తీసుకోవలసి వచ్చేటట్లున్నది" అని అన్నాడంటే ఈ అప్పులు ఎంత బాధాకరంగా తయారయ్యాయో అర్థమౌతుంది. కావున ఈ సంవత్సరానికి ఈ అప్పులను వాయిదా వేయవలసినదిగా ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,
అప్పన్నగారు శ్రీమన్నారాయణ,
కార్యదర్శి,
నిన్నవరం తాలూకా రైతుసంఘం.

కడప కర్నూలు రాలు వరకు ప్రత్యేక తూములు

మహాశయా ;

కర్నూలు, కడపకాల్వ 189 మైళ్ళ 15 మైలుసువద్ద ప్రత్యేక తూము పెట్టుకొనుటకు అనుమతి ఇవ్వవలెనని కోరుతూ, కడప, అలంఖాన్‌పల్లె, పాలంపల్లె, చిన్నమాచుపల్లె వగైరా గ్రామాదులకు సంబంధించిన రైతులు ఇప్పటికి సుమారు రెండు సంవత్సరముల క్రిందట అర్జీలు పంపుకొని యుండిరి. గాని ఈ విషయములో అధికార్లు ఇంతవరకూ ఎలాటి చర్యలు తీసుకొన్నట్లు కనపడదు. పై కనుపరచినచోట ప్రత్యేక తూము పెట్టిన ఎడల మనకు యు. 300 లు నీరు పారించుకొనుటకు వీలు కలుగుతుంది. అవకాశము ఉన్నచోట్లా సాగు నిమిత్తం నీటిని వాడుకొనడానికి రైతులకు అనుమతించుటకు ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించిందని ప్రకటనలుచేస్తూ ఆచరణలో పనులు జరుగుటలో అంతులేనిఆలస్యంజరుగుచున్నందుకు విచారకరం. ప్రస్తుతం మాప్రాంతములో లెవల్ చూసి ఆయకట్టు నిర్ణయించేందుకు సర్వే చేయుఉద్యోగులు వచ్చియున్నారు. ఇప్పుడైనా ఈవిషయములో ఎలాంటి జాప్యం చేయకుండా ప్రత్యేక తూమును పెట్టించి నీటిపారుదల సౌకర్యము కల్గజేసి రైతులకు సహాయపడవలెనని కోరుచున్నాను.

ఇట్లు,
జి. పెద్దిరెడ్డి,
తాలూకారైతుసంఘ అధ్యక్షులు,
కడప.

'మైసూరు'కు బదులు 'విజయనగరం'

దక్షిణ రెనరా సభ్యుని ప్రతిపాదనకు ఓటమి

మద్రాసు, మార్చి 31

కొత్త మైసూరు రాష్ట్రానికి 'విజయనగరం' అని నామకరణం చేయాలని దక్షిణ కనరా ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ కొల్కెబయల్ చేసిన ప్రతిపాదన ఈవేళ మద్రాసు శాసన సభలో ఓడిపోయింది.

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు మద్రాసు శాసన సభలో చర్చకు వచ్చింది. బిల్లుకు కొందరు సభ్యులు సవరణలు ప్రతిపాదించారు.

శ్రీ కొల్కెబయల్ తన సవరణను ప్రతిపాదిస్తూ, కొత్త కర్ణాటక రాష్ట్రాన్ని 'మైసూరు' అని పిలువడం మన బానిసత్వానికి కారణమైన సామంతరాజరికాన్ని ఖాయపరచడమే అవుతుందన్నారు. స్వాతంత్ర్య సముపార్జనానంతరం ప్రజలు పెద్దపోరాటం జరిపిన తరువాతనే మైసూరు ఇండియా యూనియన్‌లో విలీనం అయిందనే విషయం జ్ఞాపకం వుంచుకోవాలన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సవరణను వ్యతిరేకించారు. ఈ విషయం చర్చించ వలసింది కొత్త మైసూరు ప్రతినిధులే నన్నారు.

రాష్ట్రాల బిల్లు

కొద్దిపాటి సవరణలతో మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, మార్చి 31

మూడురోజుల చర్చ అనంతరం నేడు మద్రాసు శాసనసభ రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లుకు తన ఆమోదాన్ని తెలిపింది. అయితే ఫార్వర్డ్ బ్లాకు సభ్యులు బిల్లు చర్చకు వచ్చినప్పుడు కొన్ని సవరణలను పొందుపరచాలని శాసనసభ సూచించింది. సవరణలన్నింటినీ ప్రభుత్వమే ప్రతిపాదించింది.

కొప్పూరి విశ్వనాథరెడ్డి మురా హంతక చర్యలు

హోంశాఖ మంత్రికి విజ్ఞప్తి

వెలగలేరు, మార్చి 29

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా వెలగలేరు కొప్పూరి విశ్వనాథరెడ్డి మురా ఈ నెల 24వ తేదీన మేడపాటి సత్తిరెడ్డిగారి కుటుంబంపై దోర్జన్యాని జరిపాని వివరిస్తూ సత్తిరెడ్డిగారి తమ్ముడు శ్రీ పోలిరెడ్డి హోంశాఖ మంత్రికి తదితర పోలీసు ఉద్యోగులకు మొన్న ఒక విజ్ఞప్తిని అందజేశారు.

"ఈ నెల 24 వ తేదీ సాయంత్రం గం॥ 3 వేళ కొప్పూరి విశ్వనాథరెడ్డి, ఇతని తమ్ముడు సుబ్బిరెడ్డి, శ్రీరాము రెడ్డి, సత్తి కొండారెడ్డి, ఇతని కొడుకు రామకృష్ణారెడ్డి - ఈ ఏడుగురు కలిసి నా సోదరుడు సత్తిరెడ్డిపై కర్రలతో బాకులతో దాడిచేసి కొట్టారు. ఈ సందర్భంలో అడ్డువచ్చిన నా సోదరుడు జోగిరెడ్డి, తల్లి శీతమ్మ, సోదరి సత్తి వెంకమ్మలను కాడీలు తీవ్రంగా గాయపరిచారు. వీరి స్థితి ప్రమాదంగా ఉంది. వీరు ఆచంట ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

"ఈ ఉదంతాన్ని విచారించి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను."

అసలు విషయం

విశ్వనాథరెడ్డి వెలగలేరు పంచాయితీ బోర్డు అధ్యక్షుడు ఈయన మురా గత 15 ఏండ్లనుండి గ్రామంలో పెత్తనం చలాయిస్తూ రావణాసుర పరిపాలనను సాగించింది. దాళీవాపేరుతో ఏటా రైతులవద్ద వేల రూపాయలు కాజేసి లెక్క చెప్పలేదు. గ్రామ ఉమ్మడి డబ్బును జమాఖర్చులో చెప్పలేదు.

ఇదిలా ఉండగా శ్రీ సత్తిరెడ్డి గ్రామంలో ప్రజాసంఘాలు నిర్మించి విశ్వనాథరెడ్డి మురా ప్రజా వ్యతిరేక చర్యలు బహిర్గతం చేస్తూ ప్రజల డబ్బుకు జమాఖర్చులు చెప్పాలని నిగ్గదీస్తున్నారు. అంచేత ఈ మురా సత్తిరెడ్డిని కడతేర్చి తను మార్గాన్ని సాఫు చేసుకునేందుకు ఈ దురంతానికి పూనుకొన్నట్లు భావించబడుతోంది. 70 ఏళ్ళ వయస్సున్న సత్తిరెడ్డిగారి తల్లి ఆయన సోదరుని ఇంటికి దురాగతం జరిపినా 28 వ తేదీవరకు పోలీసులు విచారణ చేయలేదు.

(వి. వి.)

జనగామ తాలూకాలో 8 మంది కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

పోలీసు ఉద్యోగుల దురాగతం

జనగామ, మార్చి 28

వరంగలుజిల్లా జనగామ తాలూకా దేవరూపులలో అచ్చటి యువకులు ఏర్పాటుచేసిన బహిరంగ సభపై దాడిచేసిన కాంగ్రెసు గూండాలను విచారించేందుకు వెళ్ళిన డి. వై. ఎస్. పి., మొండ్రాయి సబ్‌ఇన్స్పెక్టరు నిన్నటిరోజున 8 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేశారు.

ఆదే రోజున కామారెడ్డి గూడెంలో కాంగ్రెసువారు మరో బహిరంగసభ ఏర్పాటుచేసి గూండాలను రప్పించి తాము 25 వ తేదీన దేవరూపులలో ఏర్పాటుచేసిన బహిరంగసభ మీదికి పంపి దాడిచేయించారని, యువజన సంఘానికి చెందిన బ్యానరును గూండాలు బావిలో పడవేశారని యువజన, కమ్యూనిస్టు కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 26 వ తేదీన 20 - 30 మంది పోలీసులతో విచారణకోసం వచ్చిన పోలీసు అధికార్లు 27 వ తేదీన శ్రీయుతులు నరారపు ఎర్రయ్య, (పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు), వరంగలు జిల్లా కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ కాసం నారాయణ, పంచాయితీబోర్డు సభ్యుడు శ్రీ జి. సూర్యనారాయణగార్లనూ, శ్రీయుతులు జి. మొగిలయ్య, బేలి సోమయ్య, నీరటి కొండయ్య, తోట కూరియాకయ్య, రాజేశంగార్లను విచారణ కొరకు కామారెడ్డిగూడెం పిలిపించి అరెస్టు చేశారు. ఎర్రయ్య, మొగిలయ్య, కొండయ్యగార్లను తాళ్ళతో కట్టి ఊరంతా తిప్పారు. కొండయ్య, కొమరయ్యగార్లను సబ్ ఇన్స్పెక్టరు విపరీతంగా కొట్టాడు. (వివి)

ఉద్యోగులు తమకష్టాలు శాసన సభ్యులకు చెప్పటం నేరమా?

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నాయకుని ప్రశ్న

గుంటూరు, మార్చి 28

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజుగారిలా ప్రకటిస్తున్నారు.

శాసనసభ ద్వారా ప్రభుత్వంపై రాజకీయ వత్తిడి తెచ్చే ఉద్యోగులపై తగు చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి శాసన సభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. ఎవరూ ఆశించని జవాబు నిచ్చి అందర్ని చకితుల్ని చేశారు ముఖ్యమంత్రి. అన్యాయం జరిగిందనుకొన్న ప్రతి డిపార్టుమెంటల్ అప్పీల్ చేసుకోవచ్చని ఒక డిపార్టుమెంటు వున్న తాధికారి చెప్పినట్లు చెప్పేశారు. శాసన సభ్యులు తమకు అవసరమైన సమాచారాన్ని సేకరించుకున్నారా ? లేక అన్యాయం జరిగిన ఉద్యోగులే శాసన సభ్యులకు నివేదించుకున్నారా ? అనే మీ మాంసతో నిమిత్తం లేదు. అన్యాయం ఫలానాచోట, ఫలానా విధంగా జరిగిందని గౌరవనీయులైన శాసన సభ్యుడు శాసనసభలో ప్రశ్నించినపుడు కనీసం దాన్ని గురించి దర్యాప్తు చేయిస్తానని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పియుండిన ఉద్యోగులందరు ఎంతో సంతోషించియుండేవారు. జరిగిన అన్యాయాన్ని పరిశీలించే దాని కంటె ఆ వార్తను అందించిన వారిపై దృష్టిని కేంద్రీకరించడం ముఖ్యమంత్రి అంతటి వారు చేయతగ్గ పని కాదు. ముఖ్యమంత్రి సమాధానం తర్వాత ఉద్యోగుల ప్రాథమికహక్కులకు సంబంధించిన సమస్య ఉత్పన్నమవుతున్నది.

ఉద్యోగులు తమఓటునువినియోగించేటప్పుడుఅభ్యర్థులు ప్రజలప్రయోజనాలను కాపాడుతారా? లేదా? అనే గాక, తనవంటి ఉద్యోగుల అవసరాల నిమిత్తం నిలబడుతారా? లేదా? అని కూడా యోచిస్తారు. ఒక నిర్ణయానికి వచ్చి మరీ ఓటు చేస్తాడు. తాను ఎనుకున్న సభ్యుని ద్వారా ప్రభుత్వానికి తనసాధక బాధకాలను నివేదించుకునే హక్కులేదనడం ముఖ్యమంత్రిగారు ఎంతగనో ప్రేమిస్తున్న ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తప్ప మరేమీకాదు. దారితప్పినడచే ఉన్న తాధికారులను అదుపులో పెట్టి చిన్న ఉద్యోగులకు అన్నివిధాల రక్షణ కల్గించే విధంగా ముఖ్యమంత్రి జవాబు వుండియుండాల్సింది. క్రమ భిన్నమైన పద్ధతిలో వారి జవాబునడచినందుకు చితించని ఉద్యోగియుండడు.

అన్యాయం జరిగినపుడు అప్పీల్ చేసుకుంటే విచారిస్తామన్నారు. అప్పీలుకు సంబంధించిన ఒక దయనీయ గాథ చెపితే సరిపోతుంది.

శ్రీ దేవమందిరంగారు నూజివీడు మిషన్ డీనరీ స్కూల్ టీచరు. మేనేజిమెంటు, ప్రభుత్వమిస్తున్న గ్రాంటును దుర్వ్యయం చేయసాగింది. ఈ విషయమై విచారించాలని శ్రీ దేవమందిరంగారు విద్యాధికారులకు వ్రాశారు. ఆ యాక్రోశంతో మిషన్ మేనేజిమెంటు ఆయన్ను ఉద్యోగంనుండి తొలగించింది. తనకు ఉద్యోగ మిప్పించాలని, మేనేజిమెంటు అక్రమాలను అరికట్టాలని దేవమందిరంగారు ఉన్నత విద్యాధికారులకు, ప్రభుత్వానికి అప్పీలు చేసుకున్నారు. ఫలితంలేదు. విసిగి వేసారి చివరకు కర్నూలులోని ప్రభుత్వ కార్యాలయం ఎదుటనే శ్రీ దేవమందిరంగారు నిరశన దీక్ష ప్రారంభించారు. విద్యాశాఖా మంత్రిగా నున్న ముఖ్యమంత్రిగారు అదేదారిన ఎన్ని పర్యాయాలో కారులో రివ్వున వెళ్ళిపోయారు. సత్యాగ్రహిని పలకరించడానికి వారికి తీరికలేకపోయింది. కాని ఎంతోసానుభూతిగా ఆయన్ని పలకరించటానికి వచ్చిపోయేవారి చిరునామాలు తీసుకొనేందుకు సిబ్బందిని నియమించుటకు మాత్రం వ్యవధిప్రశ్నలేదు. పెద్దల హామీపై వారు దీక్షవదిలారు. మూడు సంవత్సరాలు పూర్తియైనా ఆ సమస్య నేటికీపరిష్కారంకాలేదు. వారు, వారి కుటుంబం పడేయాతనలుచూస్తే ముఖ్యమంత్రిగారి హృదయంకూడా ద్రవిస్తుంది. ఈలాటి పరిస్థితిలో శ్రీ దేవమందిరంగారు విద్యా నిబంధనలకు కట్టుబడి శాసనసభ్యులకు ఈ విషయాన్ని చెప్పనాదనేగా ముఖ్యమంత్రి సెలవిచ్చేరు? ఈలాంటి కేసులు ఆంధ్రలో వందలకొలదీయున్నవి.

అయితే చీటికీ, మాటికీ శాసన సభ్యులద్వారానే ప్రభుత్వ దృష్టికి తేవాలనేది నా అభిప్రాయంకాదు. అవసరమైనపుడు, గత్యంతరం లేనపుడు, ఈఅవకాశాన్ని వినియోగించుకొనుటకు హక్కు వుండాలనేదే నా అభిమతం.

నేటి అప్పీల్ విధానంకూడా చాల లోపభూయిష్టంగా వుంది. ఏ అధికారి ద్వారా నష్టం జరిగిందో, ఆ యధికారి ద్వారానే పై అధికారులకు అప్పీల్ చేసుకోవాలనే నియమం బాధితులకు పూర్తి న్యాయం కల్గించదు. ఈ పద్ధతి వలన అంతూపొంతూ లేని

సంచి దొరికింది

క్రొత్తపేటలు, యితర పట్టణాలకు ఒక సంచి బందరు-బెజవాడ రోడ్డు మీద 23వ మైలు 7వ భర్లాంగు వద్ద 22-3-56 తేదీన దొరికినది. పోగొట్టుకొన్నవారు విజయవాడ విశాలాంధ్ర దినపత్రిక ఆఫీసుకు వచ్చిన వివరములు తెలియగలవు.

గుంటూరు సబ్ కోర్టులో O. S. 13/56

వాదులు : 1. ముప్పవరపు వెంకటేశ్వర్లు,
2. లింగరాధాకృష్ణమ్మ. 1 మైనరు అయినందున తల్లి 1 వాది.

2. ప్రతివాది: ముప్పవరపు వెంకట్రామయ్య కుమార్డు రాఘవయ్య.

నీ వగయిరాల మీద పార్టిషన్, మనవర్తి వగయిరాల నిమిత్తం వాదులు పై నెంబరున దావా చేయగా 2 ప్రతివాది ఆక్షేపణల నిమిత్తం 3-4-56 తేదీకి వాయిదా చేయబడినది. గాన ఆ రోజు పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల 2 ప్రతివాది పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ముంతకూరి వెంకట నరసింహంగారు,
వాది తరఫు అడ్వకేటు.

ఆలస్యం జరగడమేగాక కొన్ని సమయాల్లో పెట్టుకున్న అప్పీలు కాగితాలే అదృశ్యంకావడంకూడా జరుగుతుంది. అప్పీలు తన ద్వారానే వస్తుంది గనుక ఎవరు తనపై అర్జీ పెట్టింది, ఏమేమి చార్జీలు పెట్టింది వివరంగా ఆ యధికారికి తెలియగలవు. క్రింద ఉద్యోగిని పీలైనన్ని విధాల యిరకాటంలో పెట్టేందుకు తన అధికారాన్ని ఉపయోగిస్తాడు. అంతేకాక తనపై మోపిన చార్జీలనుండి బయటపడడానికి కావలసిన ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. ఉన్న కాస్త ఉద్యోగం ఎక్కడ పూడిపోతోందోనన్న భయంకొద్ది జరిగిన అన్యాయాలనుసహించుకుంటూ అనేకమంది కాలం వెళ్ళిబుచ్చుతున్నారు. శాసన సభ్యులకు చెప్పినంత స్వేచ్ఛగా తనపై అధికారి తప్పులను అలినోటోనే నేరుగా చెప్పగల స్థితిలో నేటి చిన్న ఉద్యోగి వున్నాడా ? అసలు అటువంటి వాతావరణం నేడు వుందా ? అప్పీల్ విధానాన్ని మార్చటంగాక శాసన సభ్యులతో నివేదించుకునే సౌకర్యం ఉద్యోగులకుండునట్లు ముఖ్యమంత్రి తమ అభిప్రాయాన్ని మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కౌలు తగ్గింపు చట్టం 1947 నుండి యీనాం గ్రామాలకు వర్తింపచేయాలి

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యదర్శి ప్రకటన

గుంటూరు, ఏప్రియల్ 1

1947 సంవత్సరంనుండి కౌలు తగ్గింపు చట్టాన్ని అన్ని ఈనాం గ్రామాలకు వర్తింపచేయాలని కోరుతూ గుంటూరు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొరటాల సత్యనారాయణ గారు యీ క్రింది ప్రకటన చేశారు.

1908 మద్రాసు ఎస్టేటు ల్యాండు (ఆంధ్ర సవరణ) బిల్లును 1955 అక్టోబరులో ప్రకటించి దాని నిబంధనలతో గవర్నరు ఆర్డినెన్సు లేవడం జరిగింది. ఈనాందారు దీనిలోని 4 వ సెక్షన్‌ను అనుసరించి డిక్రీలవలనగాని, కోర్టు వుత్తర్వు ఆధారంతోగాని, రైతులను భూమి నుండి తొలగించకుండా తాత్కాలిక రక్షణ యిచ్చింది. తర్వాత యీ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టబడి సెలెక్టు కమిటీకి నివేదించడం జరిగింది. సెలెక్టు కమిటీ నివేదిక, దాని కనుగుణ్యంగా సవరించబడిన బిల్లు మార్చి 15 వ తేదీన ఆంధ్ర గజెట్‌లో ప్రకటించబడింది.

సర్వేను యీనాంలు మినహా విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా గ్రామంలోని ఏ భాగం యీనాంగా ఇవ్వబడినప్పటికీ ఆ గ్రామాలన్నింటిని ఎస్టేట్లుగా నిర్ణయించడం జరిగింది.

1948 జనవరి 7వ తేదీ నుండి యిది అమలుపరచబడుతుందని అంటే 1948 నుండి ఈనాందార్లు భూముల నుండి తొలగించిన రైతులకు రక్షణ ఇచ్చింది.

ప్రభుత్వం ప్రకటించిన మొదటి బిల్లుకు సెలక్టు కమిటీ సవరణలు ఆంధ్ర యీనాం రైతులకు ఒక విజయం. 1908 ఎస్టేట్ ల్యాండు యాక్టులో ఎస్టేటు నిర్వచనంలోని అస్పష్టతను సెక్షను 3 (2) టిని వినియోగించుకొని రైతాంగాన్ని కోర్టులపాలుచేసి, అనేక వేల మందిని భూములనుండి వెళ్ళగొట్టి అష్టకష్టాలకు గురిచేయడం జరిగింది. నిర్దిష్టమైన ఎస్టేటు నిర్వచనంలో 1948నుండి తొలగించబడిన రైతులకు రక్షణ కలిగించే సూచనలు చేసినందుకు సెలక్టు కమిటీలోని అన్నిపార్టీల శాసన సభ్యులకు యీనాం రైతుల తరఫున అభివందనములు తెలియజేస్తున్నాను.

ముఖ్యమైన లోపాలు

ఇదే సందర్భంలో సెలక్టుకమిటీ నివేదికలోని కొన్ని ముఖ్యలోపాలను సవరించవలసిన అవసరంవుంది.

ఎస్టేట్ల రద్దుకు ముందు రైతులు యీనాందారుకు యిప్పటి కౌలును గాని లేక అంతకన్న పంటలో వెయవలసి వంతుగాని, ఏది తక్కువయితే అది 48 నుండి లెక్కకట్టి యీనాందారుకు చెల్లించాలని సూచించారు. మరి దేవాదాయ, ధర్మాదాయ విద్యా సంస్థలకు సంబంధించిన యీనాం భూములకు రైతులు పండించిన పంటలో సగం చొప్పున 1948 నుండి లెక్కకట్టి చెల్లించాలని నిర్దేశించడం జరిగింది. అంటే రైతులు 48 నుండి యీనాందారులకు యీనాందార్లకు చెల్లిస్తేగాని యీ చట్టం ఆ యీనాం రైతులకు వర్తించదనీ స్పష్టపరచింది. ఎక్కువ సందర్భాలలో రైతులవద్ద రశీదులు లేవు. పాతబకాయీలనుచెల్లించలేదనే నెపంతో రైతులను యీనాందార్లు తొలగించడానికి స్వేచ్ఛ నివ్వడం జరిగింది. కౌలు తగ్గింపు చట్టం 1948 నుండి యీనాం రైతులకు అన్వయించకపోవడం విచారకరం. జమీందార్లకు లేని హక్కులు యీనాందార్లకు ఎక్కడివి ? 1948 నుండి రైతులను యిప్పటి కౌలురేటు చొప్పున లెక్కకట్టి చెల్లించమనడం అంటే సెలక్టుకమిటీ నివేదికలోని మంచి సూచనల ప్రయోజనం రైతాంగం పొందడానికి అవకాశంలేకుండా చేయడమే అవుతుంది.

కాన యీనాం రైతులు సెలక్టు కమిటీ నివేదికలో ప్రమాదకరమైన పైసూచనలు తొలగించమని విజ్ఞప్తి చేస్తున్నాం. తిరిగి బిల్లు శాసనసభలో చర్చకువచ్చినప్పుడు అన్నిపార్టీల శాసనసభ్యులు యీనాంరైతుల ప్రయోజనాలకుహాని కలిగించే 1948 నుండి యిప్పటి కౌలు రేటు చొప్పున పాత బకాయిలను చెల్లించాలనే సూచనను సవరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

కమ్యూనిటీ ప్రాజెక్టు: కల్లు దుకాణం

న్యూఢిల్లీ, మార్చి 31

ఒక ప్రదేశంలో కమ్యూనిటీప్రాజెక్టును ప్రారంభిస్తే దానితోపాటు కల్లు దుకాణంకూడా ప్రారంభమవుతున్నదని చెప్పడానికి చాల విచారపడుతున్నానని నేడు లోక్ సభలో ప్రణాళికాసంఘ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలియజేశారు.

దేశవ్యాపితంగా సమగ్ర సారాయి నిషేధ కార్యక్రమాన్ని అమలుపరచాలని ప్రతిపాదించబడిన అనధికార తీర్మానంపై శ్రీ నందా మాట్లాడుతూ ఇలా కల్లు దుకాణాలు పెంచడం కొన్ని కమ్యూనిటీ ప్రాజెక్టులలో తానే స్వయంగా చూశానన్నారు.

ప్రభుత్వం చౌకడిపోలు యేర్పాటు చేసి పేదలను ఆదుకోవాలి

కర్నూలుజిల్లా చేనేత కార్యకర్తల సభ అభ్యర్థన

కర్నూలు, మార్చి 30

ప్రభుత్వం చౌకడిపోలు యేర్పాటుచేసి పేదలు వస్త్రాలకు గురికాకుండాచూడాలని కోరుతూ కర్నూలు జిల్లాచేనేత సంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

మొన్న ఇక్కడ జరిగిన యీ సమావేశానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశానికి శ్రీ వి. వీరన్నగారు అధ్యక్షతవహించారు. రాష్ట్ర చేనేత నాయకుడు శ్రీ పుట్సల సత్యనారాయణగారు రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను వివరించి, రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గల అవకాశాలను, వాటిపై చేనేత కార్మికుల కర్తవ్యాలను తెలిపారు.

ఆ తరువాత శ్రీ వి. వీరన్నగారిని అధ్యక్షులుగానూ, శ్రీ సి. సి. సత్యనారాయణగారిని కార్యదర్శిగానూ మరి ఎనమందురుతో ఒక జిల్లా ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకొన్నారు.

చర్చల అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించారు.

ప్రస్తుతం సహకారరంగంలో నూలుపడి ఒక్కంటికి 0-6-0 లు పుంది. దీన్ని 0-8-0 కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

కోడుమూరు, కోసిగి, ఆదోని తదితర ముఖ్య కేంద్రాల్లో వెంటనే ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యాలను ఏర్పరచాలి.

ఇటీవల తిండిగింజల ధరలు తీవ్రంగా పెరుగటంతో అసలే కొనలేక ఇబ్బందిపడుతున్న పేద ప్రజానీకానికి చాల చిక్కులు కలిగాయి. గనుక ప్రభుత్వం వెంటనే చౌకడిపోల ద్వారా ధాన్యం అమ్మకం చేయించాలి.

జిల్లా చేనేత మహాసభను ఆగస్టు నెలలో జరపాలని నిర్ణయించారు.

రైలు ప్రయాణీకులకు విశ్రాంతి మందిరాలు

పాటియాల, మార్చి 30

వచ్చే ఏడు సంవత్సరాలలో మూడవ తరగతి రైలు ప్రయాణీకులకు ప్రతి రైల్వేస్టేషన్‌లోను విద్యుచ్ఛక్తి, నీటి సౌకర్యాలతో విశ్రాంతి మందిరం ఏర్పాటు చేయబడుతుందని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి చెప్పారు.

ముందు తరగతి ప్రయాణీకులకు, మూడవ తరగతి ప్రయాణీకులకు మధ్య సౌకర్యాలలో తేడా తగ్గించటానికి ప్రభుత్వం ఇతోధిక కృషి చేస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు. థర్డ్‌క్లాస్ రైలు ఇంజన్ల కార్మాగారం, సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ మూడటానికి దఫాకు 500 మంది చొప్పున రైతులు వచ్చేటట్లయితే ప్రత్యేక రైలు సదుపాయాలు కల్పించబడతాయన్నారు.

అమెరికాలో పాసిస్టు పోకడలు

పాస్‌పోర్టులు కోరేవారిపై నిఘా

వాషింగ్టన్, మార్చి 31

విదేశాలకు వెళ్లదలచే ప్రతి అమెరికన్ పౌరుడూ ఇకమీదట పాస్‌పోర్టుకోసం దరఖాస్తు చేసుకొనేటప్పుడు తాను ఎప్పుడైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా వున్నదీ లేనిదీ తెలియజెయ్యాలి. ఈ నిబంధన జూలైనుంచి అమలులోకి వస్తుందని విదేశాంగశాఖ అధికారులు ప్రకటించారు.

రేడియో

ఏప్రిల్ 3 మంగళ

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:
6-50 స్వాగతము;
6-55 ప్రసారవిశేషాలు;
7-0 (తె. వా.);
7-30 కృతులు;
8-0 (ఆం. వా.);
1-0 గీతమాలిక;
1-30 గీతమంజరి;
1-40 హిందీలో వార్తలు
1-50 (తె. వా.);
2-0 సారంగి;
2-10 హిందీ కార్యక్రమం
5-30 మల్లాది శ్రీరామమూర్తి;
5-45 సంగీత శిక్షణ;
6-0 (ప్రాం. వా.);
6-5 స్థానిక ప్రకటనలు;
6-15 గ్రామస్థులకు;
7-0 (తె. వా.);
7-15 పురాణ కాలక్షేపం
7-30 వీణ;
8-30 గీతమంజరి;
8-45 ఫిల్మ్ గీతాలు;
9-0 (ఆం. వా.);
9-15 సాహిత్యసంగిని ప్రాచీన ఆంధ్ర విమర్శకవులు : నన్నెచోడ ప్రసంగం;
9-30 వాద్యబృందము,
10-0 సమాప్తి.

మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం :
6-50 స్వాగతము;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానము;
7-30 కృతులు;
8-0 (ఆం. వా.);
12-0 కార్మికులకు;
12-30 ఎం. కనకేశ్;
1-0 గీతమాలిక;
1-30 (ఆం. వా.);
1-40 గానమాలిక : పి. భానుమతి, కె. లక్ష్మి;
1-50 (తె. వా.);
2-0 సారంగి;
2-10 హిందీ ప్రసంగం;

బుడమేరు డైవర్షన్ కాలువ పథకం విశిష్టత

— శ్రీ సంజీవరెడ్డి సమర్థన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 31

బుడమేరు డైవర్షన్ కాలువ పథకంలో భాగంగా ఆనకట్ట ఎత్తును పెంచడంవల్ల రిజర్వాయర్ పథకం లక్ష్యం నెరవేరుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

బుడమేరు డైవర్షన్ కాలువ పథకానికి ఏప్రిల్ 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారు శంకుస్థాపన చేస్తారని కూడా సంజీవరెడ్డిగారు తెలిపారు.

బుడమేరు రిజర్వాయరు పథకం ప్రధానంగా ఏడెనిమిది గంటలపాటు ప్రవహించే వరదప్రవాహాన్ని రెగ్యులేట్ చేయడానికే ఉద్దేశించబడిందని సంజీవరెడ్డిగారన్నారు. కాగా డైవర్షన్ కెనాల్ పథకంలో ఆనకట్ట ఎత్తును పెంచడంవల్ల వరదను రెగ్యులేట్ చేయడం సాధ్యపడుతుందని ఇంజనీర్లు చెప్పారన్నారు.

రిజర్వాయర్ పథకంవల్ల మూడువేల ఎకరాలు సాగవుతుంది. 1 కోటి 80 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. అనగా ఎకరాకు 4500 రూపాయలు ఖర్చవుతుంది. ఇంత ఖర్చు అనవసరమని అభిప్రాయపడ్డానన్నారు.

అంతేగాక రిజర్వాయరు కట్టేట్టయితే, డైవర్షన్ కాలువకు 7 మైళ్ల ఎగువనగాక, ఇంకా చాల ఎగువన కట్టేట్టయితే ఎక్కువ ఆయకట్టును సాగు చేయవచ్చునన్నారు. రిజర్వాయరు నిర్మాణానికి ప్రభుత్వం రుణంగా డబ్బు ఇస్తుంది గనుక, ఇంతడబ్బు ఖర్చుచేయడం దండగ అని ఆర్థిక, పబ్లిక్ వర్క్సు కార్యదర్శులు, ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. అందుచేత ఈ సమస్యపై అనవసరంగా ఆందోళన రేకెత్తించడం శోచనీయమన్నారు.

బుడమేరు ముంపువల్ల విపరీతంగా నష్టం జరుగుతోందని ఆందోళన చేస్తూ వచ్చిన రైతులు, ఇపుడు అభివృద్ధిపన్ను పడుతుందనే భయంతో తమకేమీ నష్టం కలగడంలేదనీ, ముంపు నివారణ పథకం అవసరంలేదని తెలియజేస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టరు ప్రభుత్వానికొక నివేదిక పంపారనికూడా సంజీవరెడ్డిగారు తెలిపారు.

బుడమేరు పథకాలన్నిటినీ పునఃపరిశీలన చేస్తామని ఇటీవల శాసనసభలో ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు హామీ యిచ్చినవిషయం పాఠకులకు విదితమే. ఏప్రిల్ తొమ్మిదవ తేదీన మంత్రివర్గ సమావేశంలో పునఃపరిశీలన జరగవచ్చు. అయితే ఆ పరిశీలన రిజర్వాయర్ పథకానికిమాత్రమే పరిమితమై వుంటుంది.

విశాలాంధ్ర నిర్మాణ సమస్యలు

ఆంధ్ర ప్రభుత్వ కార్యదర్శుల సమాలోచనలు

కర్నూలు, మార్చి 31

విశాలాంధ్ర రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన వివిధ సమస్యలపై ఆంధ్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి నేడు ఇతరశాఖల కార్యదర్శులతో సమాలోచనలు జరిపారు.

ఉభయ ప్రాంతాలలోని ఉద్యోగులను ఎలా సమన్వయ పరచాలి అనే సమస్యపై ముఖ్యంగా చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

కొత్తగా తేలిన లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రభుత్వ సర్వీసులో 1784 మంది గజెటెడ్ ఉద్యోగులు, 98,412 మంది నాన్‌గజెటెడ్ ఉద్యోగులు వున్నారు. ఇటీవల హైద్రాబాద్ శాసనసభకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సమర్పించిన లెక్కల ప్రకారం ఆ రాష్ట్రంలో తెలుగు మాతృభాషగల గజెటెడ్ ఆఫీసర్లు 577 మంది, నాన్‌గజెటెడ్ ఆఫీసర్లు 30,172 మంది వున్నారు. ఉర్దూ మాతృభాషగల గజెటెడ్ ఆఫీసర్లు 426 మంది, నాన్‌గజెటెడ్ ఆఫీసర్లు 34,095 మంది వున్నారు.

నేటి సమావేశంలో జరిగిన చర్చల వివరాలను వచ్చేవారం ఇక్కడ జరగే ఆంధ్ర - హైద్రాబాద్ మంత్రుల సమావేశం ఎదుట పెడతారని భావించబడుతున్నది.

ప్రత్యేక బీదరుజిల్లా

హైద్రాబాదు, మార్చి 30

బీదరుజిల్లా విచ్ఛిత్తి తరువాత, మిగిలే నాలుగు జిల్లాలను ఒక ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని బీదరు జిల్లా శాసనసభ్యులు హైద్రాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారికి ఒక వినతిపత్రం సమర్పించారు.

అవశిష్ట బీదరుజిల్లాను గుల్బర్గా జిల్లాలో కలిపితే, చాల అనానుకూలాలు ఏర్పడతాయని అందులో తెలియజేశారు. గుల్బర్గా జిల్లాలోని చించోలితాలూకాను, మరికొన్ని ప్రాంతాలను అవశిష్ట బీదరు జిల్లాలో చేర్చి, ఒక ప్రత్యేకజిల్లాగా రూపొందించాలని సూచించారు.

పంజాబురాష్ట్ర పునర్నిర్మాణం

బిల్లుకు పంజాబు ఎగువసభ ఆమోదం

చండీఘర్, మార్చి 31

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులో పంజాబుకు చెందిన భాగాన్ని నేడు పంజాబు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానాన్ని ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ ప్రవేశపెట్టారు.

దేశమంతటా మద్యపాన నిషేధం

లోక్ సభలో అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 31

మద్యపాన నిషేధం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అంతర్భాగంగా వుండాలనీ, దానిని దేశమంతటా త్వరితగతిని శక్తివంతంగా అమలు జరిపేందుకు తగిన కార్యక్రమాన్ని రూపొందించాలనీ లోక్‌సభ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ ఒక అనధికార తీర్మానాన్ని అంగీకరించింది.

తీర్మానాన్ని శ్రీ కె. యస్. త్రిపాఠీ (కాంగ్రెసు-అస్సాం) ప్రతిపాదించారు.

మద్యపాన నిషేధాన్ని అమలు జరిపేందుకు ఒకగడువును నిర్ణయించాలని కోరుతూ శ్రీ సి.ఆర్.నరసింహన్ (కాంగ్రెసు) ప్రతిపాదించిన తీర్మానానికి ప్రత్యామ్నాయంగా త్రిపాఠీగారి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దేశమంతటిలో ఒకే తేదీలోగా మద్యపాన నిషేధాన్ని అమలుజరపాలని గడువునిర్ణయించడం సరియైన పద్ధతికాదని ప్రణాళికా మంత్రి శ్రీ నందా వాదించారు.

శ్రీ నందా ప్రసంగిస్తూ, ఇప్పటికప్పుడే మనదేశంలో మూడోవంతు భూభాగంలో మద్యపాన నిషేధం అమలుజరుగుతున్న దన్నారు. భారత దేశ జనాభాలో దాదాపు నాలుగోవంతు ఆ మద్యపాన నిషేధ కార్యక్రమం అమలుజరిగే ప్రాంతంలో వున్నారన్నారు.

మద్యపాన నిషేధ కార్యక్రమం చర్చనీయాంశంగా పరిగణించడంలేదనీ, దానిని ఎలా అమలు పరచాలనేదే చర్చనీయాంశమనీ ఆయనన్నారు.

చర్చసందర్భంలో ఆ తీర్మానాన్ని ఆచార్య కృపలానీ పూర్తిగా బలపరచుతూ, కార్యక్రమం అమలుకు ఒక గడువును నిర్ణయించడమవసరమన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శక్తివంతంగా అమలు జరిపేందుకు పోలీసులపైనా, కోర్టులపైనా గాక హెచ్చు ప్రచారంపైన ఆధారపడాలని ఆయన కోరారు.

విజయవాడ భూగర్భ మురుగుకాల్వ పథకం

మేనెలలో పని ప్రారంభం

విజయవాడ, మార్చి 31

విజయవాడ భూగర్భ మురుగు నీటి పారుదల పథకం పని మే నెలలో ప్రారంభమవుతుందని ప్రజారోగ్యశాఖ విజయవాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ కొత్త సుబ్బారావుగారు తెలియజేశారు.

మొదట్లో సత్యనారాయణపురం, పూర్ణానందంపేటలలో పని ప్రారంభిస్తారు.

పథకానికి అవసరమైన రాతి గొట్టాలు, సిమెంటు తూములు మొదలైన పరికరాలన్నీ సేకరించడం పూర్తి అయింది. ఇనుప గొట్టాలకు బ్రిటను నుండి తెప్పించారు. అవి నిశాఖపట్నం ఓడరేవు చేరుకున్నాయని శ్రీ సుబ్బారావుగారు చెప్పారు.

విజయవాడ మురుగునీటి పథకానికి మొదట ప్రణాళిక చివరి సంవత్సరంలో రూ 5 లక్షలు మంజూరు చేశారు. చివరి సంవత్సరం యివాళటితో అంతమవుతుంది. రూ 5 లక్షల లోను 2 లక్షల 82 వేలు రాతి గొట్టాలు, యినుపగొట్టాల క్రింద ఖర్చు పెట్టారు.

నాలుగుప్రాంతాలకు మాత్రమే సౌకర్యం

విజయవాడలో రైలు కట్టకు తూర్పువున్న పట్టణ భాగాన్ని 7 డ్రైనేజి బ్లాకులుగా విభజించారు. కొత్తగా అమలుపరచే మురుగు నీటి పారుదల పథకం సౌకర్యాన్ని, ప్రయోజనాన్ని మొదటి నాలుగు బ్లాకులలో నివసించే ప్రజలు, మాత్రమే పొందుతారు. మొదటిబ్లాకు పూర్ణానందంపేట ప్రాంతం. రెండవ బ్లాకులో గాంధీనగరం, సత్యనారాయణపురం, ముత్యాలంపాడు చేర్చారు. మూడవ బ్లాకులో గవర్నరుపేట, సూర్యారావుపేట, హనుమంతరాయనగరం ప్రాంతాలు చేర్చారు. నాల్గవ బ్లాకు సబ్‌కలెక్టరు కార్యాలయం, పి. డబ్ల్యు.డి. కార్యాలయాలు వున్న ప్రాంతం. ఈ నాలుగుబ్లాకులలోనూ కలిపి 1 లక్షా 46 వేల 5 వందల జనాభా వుంటుంది.

అయిదవ బ్లాకులో గుణదల ప్రాంతం, ఆరవబ్లాకులో లబ్బీపేట ప్రాంతం, ఏడవ బ్లాకులో కృష్ణలంక ప్రాంతం చేర్చారు. భూగర్భ మురుగు నీటి పారుదల పథకపు సౌకర్యం ఈ మూడు బ్లాకులకు ప్రస్తుతంలభించదు. భవిష్యత్తులో పథకాన్ని విస్తరింపచేస్తే లభించవచ్చు.

అఖిలభారత భాషగా సంస్కృతంతో కూడిన హిందీ

డాక్టర్ కట్జూ సూచన

అల్లాబాద్, మార్చి 31

అఖిలభారత భాషగా ప్రస్తుత పరిస్థితులలో సంస్కృత భూయిష్టమైన హిందీయే చక్కగా వినియోగపడగలదని నేడిక్కడ రక్షణ శాఖా మంత్రి డాక్టర్ కె.యన్.కట్జూమాట్లాడుతూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఇక్కడొక సాహిత్య పరిషత్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ కట్జూ యిలా అన్నారు:

హిందీలో వివిధరకాల మాండలికాలు వుండవచ్చు. దానివలన పెద్దగా నష్ట మొచ్చేదేమీలేదు. ప్రాతకు ఉపయోగించే హిందీయే మనకు ముఖ్యం. అది సంస్కృత భూయిష్టంగా వుంటే అందరికీ అనుకూలంగా వుంటుంది. హిందీ రచయితలు ముఖ్యంగా హిందీయేతర భాషా ప్రాంతాలవారికి అనుగుణ్యమైన భాషను వాడేందుకు ప్రయత్నించాలి.

కొనుగోలు పన్ను పేరుతో ప్రజలపై అదనపు భారం

ఆంధ్ర ప్రభుత్వ చర్యను నిరసిస్తూ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మార్చి 31

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారి దిగువ ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్ర ప్రభుత్వం అసాధారణ గెజెట్‌లో కొనుగోలు పన్ను కు సంబంధించిన బిల్లును ప్రకటించింది. ఈ బిల్లును అసెంబ్లీలో ఏప్రిల్ 2వ తేదీన ప్రవేశ పెట్టబోతున్నారు. దీని ప్రకారం పత్తి, విత్తనం, కొబ్బరి, కొబ్బరి కాయలపై రూ పాయకి ఆరుపైసలు, ముడి జనుము పై రూ. కి మూడుపైసలు, పసుపుపై రూ. కి అణాపావుప్రకా కొనుగోలు పన్ను విధించడానికి, పంచదార మొదటి అమ్మకంపై రూ. కి అ. 1-3 అమ్మకం పన్నును విధించడానికి ప్రభుత్వం పూనుకున్నది. చిల్లర వర్తకులు మినహా పై వ్యవసాయ వస్తువులతో వ్యాపారం చేసేవారంతా తమ పేరు రిజిష్టరు చేయించుకోవాలి. వీరు సాగించే వ్యాపార పరిమాణంతో నిమిత్తంలేకుండా కొనుగోలు చేసిన మొత్తంపై పన్ను విధిస్తారు. ఈ కొత్తపన్నులవల్ల ప్రభుత్వానికి ఒక కోటిరూపాయలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు.

అమ్మకం పన్ను అయినా, కొనుగోలు పన్ను అయినా మామూలు ప్రజానీకంపైన పడేదే. కొనుగోలు పన్ను విధించడంవల్ల వ్యాపారస్తుడు ఆ మేరకు ధర తగ్గించి రైతువద్ద సరుకును కొంటాడు. వినిమయదారులకు ఏమైనా తక్కువ ధరలకు సరుకును సప్లయి చేస్తారా అంటే అదీ జరగదు. ఇటు రైతులు, అటు కొనుగోలుదారులు యిద్దరూనలిగిపోవలసివస్తుంది.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు యీమధ్య విపరీతంగా పెరిగినందువల్ల మామూలు ప్రజానీకం ఎంతో బాధపడుతోంది. దీనికితోడు కేంద్ర ఆర్థికమంత్రి యీ ఏడాది బట్టలు మొదలైన వాటిపై ఎక్సయిజ్ సుంకాలు పెంచారు. ఈ పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ప్రజల ముఖ్య జీవితావసర వస్తువులైన వడ్లు, వరిరాలపై మరొక కొత్తపన్ను విధించడం పుండుకు పుల్లతో డైనట్లయింది.

రైతాంగంపై గోపాలరెడ్డిగారి ప్రభుత్వం యిప్పటికే అభివృద్ధిపన్ను, భూమి శిస్తు, నీటి తీరువాపై సర్చార్జీ తదితరా అనేక పన్నులను విధించింది. వరిగి యిప్పుడు యీ పన్నును విధించడం గోరుచుట్టుపై రోకటిపోటులాగ వుంటుంది. పన్ను మోయడానికి తాహతుకల పరిశ్రమాధిపతులను, జమీందార్లను, భూస్వాములను వదిలి రైతుప్రజానీకంపై విపరీతంగా కొత్త పన్నులు విధించడం తగదని, యీ కొత్తపన్ను ప్రతిపాదనను విరమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతుకూలీ, కార్మికసంఘాలు ఈ సమస్యపై తీవ్రంగా ఆందోళన చేయాలని కోరుతున్నాను.

దక్షిణ వియత్నామ్ నుండి ఫ్రెంచి సేనల నిష్క్రమణ

ఒడంబడికపై సంతకాలు

పారిస్, మార్చి 30

దక్షిణ వియత్నాం నుండి ఫ్రెంచి సేనలను తొలగించడం గురించి దక్షిణ వియత్నాం, ఫ్రెంచి ప్రభుత్వాలకు అంగీకారం కుదిరిందనీ, సైగాన్‌లో ఆ ఒడంబడికపై సంతకాలు కూడా జరిగాయనీ ఫ్రెంచి విదేశాంగశాఖ నేడు తెలిపింది.

అక్కడనుండి ఫ్రెంచి సేనల్నీ, సైనిక సామగ్రి వస్తువులను తొలగించడం జూన్ 30 నాటికి పూర్తికావాలని ఉభయులూ అంగీకరించారని కూడా తెలిపింది.

ప్రస్తుతం దక్షిణ వియత్నామ్‌లో 20 వేలమంది ఫ్రెంచి సైనికులున్నారని ఫ్రాన్సు రక్షణశాఖ తెలిపింది. అక్కడనుండి తిరిగి వచ్చిన తరువాత ఆ సైనికులకు కొంతకాలం సెలవిచ్చి తరువాత యూరప్‌లోనూ, ఉత్తర ఆఫ్రికాలోనూ పనులకు పంపుతారన్నారు.

'ఆంధ్రపత్రిక' సహాయ సంపాదకుని తొలగింపు వివాదం

విచారణకు ట్రిబ్యూనల్ నియామకం

మద్రాసు, మార్చి 29

ఆంధ్రపత్రిక సహాయసంపాదకుడు శ్రీ మద్దాలి సత్యనారాయణశర్మగారని పత్రిక మేనేజింగుటువారు సస్పెండు చేసిన వివాదాన్ని ప్రభుత్వం ట్రిబ్యూనల్ విచారణకు పంపుతూ 27వ తేదీన గెజెట్‌లో ప్రకటించింది.

శ్రీ శర్మ సస్పెన్షన్‌కు పూర్వం పత్రికలో పనిచేస్తున్న ఒకరిని మేనేజింగుటువారు ఎడ్వర్‌టైజ్‌మెంటు శాఖకు మార్చివేశారు. సచిత్ర వార పత్రికలో అనేకసంవత్సరాలుగా పని చేస్తున్న మరొకరిని అక్కడినుండి దిన పత్రికకు మార్చివేశారు.

శ్రీ శర్మ మద్రాసు పత్రికా రచయితల సంఘానికి కోశాధ్యక్షుడు. రెండవవారు మద్రాసులో జూలై నెలలో జరిగిన అఖిలభారత పత్రికా రచయితల మహాసభకు ప్రతినిధి. సచిత్ర వార పత్రిక సంపాదకుడుగ ఉన్నవారు పత్రికారచయితల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు. పత్రికారచయితల సంఘంలో చురుకుగా పనిచేస్తున్నారనే కక్షతో ఆంధ్రపత్రిక మేనేజింగుటువారు సహాయ సంపాదకులైన, పత్రికలో పనిచేస్తున్న వారికైన నిర్బంధ విధానం అమలు జరుపుతున్నారని, వారికి తగు న్యాయం కల్గించాలని జనవరిలో జరిగిన మద్రాసు పత్రికా రచయితల మహాసభ నివేదికలో కోరారు.

నెహ్రూతో శంకర్రావు దేవ్ సంభాషణలు

బొంబాయి సమస్యపై

న్యూఢిల్లీ, మార్చి 31

ప్రధాని నెహ్రూతో నలభై అయిదు నిముషాలపాటు మాట్లాడి వచ్చిన తరువాత శ్రీ శంకర్రావుదేవ్ పత్రికలవారితో మాట్లాడుతూ నెహ్రూ న్యాయవృత్తి గలవాడన్న విషయంలో తనకు విశ్వాసం ఇనుమడించినదన్నారు.

శ్రీ శంకర్రావ్ దేవ్ యింకా యిలా అన్నారు:

బొంబాయి నగరం భవిష్యత్తుపై నాలుగుగోడల క్రిందట నేను చేసిన ప్రకటనలో వెలిబుచ్చిన అభిప్రాయానికి మరింత బలం చేకూరింది.

హైద్రాబాద్‌నుండి తాను చేసిన ప్రకటనలో శ్రీ శంకర్రావుదేవ్ మహారాష్ట్రుల అభిమతానికి విరుద్ధంగా శ్రీ నెహ్రూ ఏ నిర్ణయాన్ని గుద్దడనీ, మహారాష్ట్రులు ఇంకా ఆందోళనా దృక్పథాన్ని విడవనాక్కి, తమ ఆశయం సఫలం కాగలదనే పూర్తి విశ్వాసంతో నిర్మాణక్రియని ప్రారంభించాలని కోరారు.

శ్రీ శంకర్రావుదేవ్ నెహ్రూను కలుసుకోనేముందు పండితపంత్‌తో కొద్దిసేపుమాట్లాడారు.

ఈవేళ జరిగిన నెహ్రూ - శంకర్రావుదేవ్ సంప్రతింపులలో బొంబాయి భవిష్యత్తును గురించిన కొత్త ప్రతిపాదనేదీ వచ్చకు రాలేదని తెలుస్తోంది. శ్రీ నెహ్రూ తన సంభాషణలో మహారాష్ట్రులకోర్కపట్ల సానుభూతిని వెలిబుచ్చినట్లు తెలుస్తోంది. బొంబాయిపై కేంద్ర పరిపాలన శాశ్వతంగా వుండదని హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

శంకర్రావుదేవ్ తన సంభాషణల్లో నూతన ప్రతిపాదనేదీ చేయలేదని తెలుస్తోంది. బొంబాయి నగరాన్ని భవిష్యత్తులో మహారాష్ట్రంలో విలీనం చేసేందుకు ఏ మార్గాన్ని ప్రభుత్వం అవలంబిస్తుందో తెలుసుకొనేందుకు యత్నించారని తెలుస్తోంది. బొంబాయిని మహారాష్ట్రంలో కలపడానికి ఎంత గడువు అవసరమవుతుందో తెలుసుకోడానికి కూడా శ్రీ దేవ్ యత్నించారు.

కాని శ్రీ నెహ్రూ ఏ విషయంలోనూ హామీ యివ్వడానికి సంసిద్ధపడలేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తోంది.

మరొకరికి ఉద్వాసన

సమాచార ప్రసారాలలో మరికొన్ని మార్పులు

మాస్కో, మార్చి 31

నిరాయుధీకరణ అజమాయిషీ సంస్థపై ఒప్పందంపైసంతకంచేసే అన్నిదేశాలూ తమ ప్రతినిధులను పంపించవలసిన అజమాయిషీ ప్రధానకార్యాలయం ఎక్కడ వుండాలో, వారు అన్ని దేశాలూ అంగీకరించగలిగేలా ఎలా వ్యవహరించాలన్నదీ పరిశీలించవచ్చు. ప్రపంచ శాంతిని, ఆయుధాల నిల్వలను, ఘర్షణలను మాలిక సూచనలను, అంతర్జాతీయ ఆయుధాలను నుంచుగుండేలా ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలను పర్యవేక్షించవచ్చు.

కొన్ని విషయాలను పాఠకులకు నిక్కచ్చగా అర్థంచేయాలి. ఇవి కొన్ని విషయాలు:

ఈ పర్యవేక్షణకు విమానాలనుంచి ఫోటోగ్రాఫులు తీసే విషయంకూడా అజమాయిషీచేయవచ్చునని సోవియట్ పథకం పేర్కొంటున్నది.

ఆయా దేశాల సైనికావసరాలకు కేటాయించే బడ్జెట్ మొత్తాలను, తత్సంబంధమైన శాసనాలను, నిర్ణయాలనుకూడా ఈ అజమాయిషీ సంస్థ పరిశీలించవచ్చు.

నిరాయుధీకరణ ఒప్పందం ఉల్లంఘన గురించి ఈ సంస్థ ఐ. రా. స. భద్రతాసమితికి సమాచారం పంపవచ్చు. ఒప్పందంపై సంతకంచేసిన దేశాలు అజమాయిషీసంస్థ ఏర్పడిన ఒక నెలలోగా, తమ ఆయుధాలనుగురించి, సైన్యాలనుగురించి, సైనిక వ్యయంగురించి ఆ సంస్థకు సమాచారం అందజేయాలి.

ఉభయ జర్మనీలకు, వాటి పరిసర దేశాలకు వర్తించేట్లు యూరప్‌లో ఒక "ఆయుధాల పరిమితి మండలం" ఏర్పాటు చేయాలని సోవియట్ ప్రతిపాదనలు సూచిస్తున్నాయి. నిరాయుధీకరణ సమస్య పరిష్కారానికి ఇది ముఖ్యమైన చర్యగా పేర్కొనబడింది.

ఈ మండలంలోని దేశాలలో అనెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, సోవియట్‌ల సైన్యాల గరిష్ట పరిమితి ఎంత వుండాలో ఆ దేశాలే నిర్ణయిస్తాయి.

ఈ మండలంలో అన్నివిధాలైన అణు, హైడ్రోజన్ ఆయుధాలను నిషేధించాలి. మండలంలోని దేశాల ఆయుధాలను, సైనికులలోలగు సంయుక్తంగా పర్యవేక్షించేందుకు ఏర్పాట్లుకూడా వుంటాయి.

మిడ్నపూర్ జిల్లాలో జనాల్ - బీహార్ విలీనీకరణకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగిన సందర్భంలో కొట్లాట జరిగింది. ముగ్గురు గాయపడ్డారు.

'ప్రత్యక్ష సంప్రతింపులతో ఇక కాశ్మీర్ సమస్య తేలదు'

నెహ్రూ ప్రకటన వల్ల ఈ విషయం స్పష్టమైనట్టు పాక్ ప్రధాని ఆరోపణ

కరాచీ, మార్చి 31

ఇక ఇండియాతో ప్రత్యక్ష సంప్రతింపులవల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదని ఇటీవల భారత ప్రధాని చేసిన ప్రకటన స్పష్టం చేస్తోందని పాక్ ప్రధాని సుహ్రావర్దీ నేడు పాక్ జాతీయ శాసనసభలో పేర్కొన్నారు.

"ప్రపంచం ఈ విషయాన్ని గుర్తించాలి. అంతర్జాతీయ శాంతి రక్షణకు ఇది చాల ప్రధానం" అని ఆయన అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

"కాశ్మీర్‌లో న్యాయమైన నిష్పాక్షికమైన బైలెట్ జరపాలని మేము కోరుతున్నాం. అందుకోసం పోరాడుతాం. ఈ ప్రాంతంలో శాంతి రక్షణకు ఇండియాతో సహకరించాలనే మా అభిలాష. కాని మా ప్రయత్నాలన్నీ కాశ్మీర్‌పై ఇండియా మంకుపట్టు ఫలితంగా విఫలమవుతున్నాయి. ఈ విధంగా ఈ సమస్య మన ఉభయ దేశాలమధ్య సంబంధాలను కలుషితం చేస్తున్నది. అంతర్జాతీయ శాంతి భద్రతలకు ప్రమాదం తెచ్చిపెడుతున్నది.

"పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయం చేస్తున్నదని, బాగ్దాద్ కూటములోనూ, ఆగ్నేయాసియాకూటములోనూ, పాకిస్తాన్ చేరిందని అందుచేత కాశ్మీర్‌లో బైలెట్ సాధ్యంకాదని నెహ్రూ అంటున్నారు. కాశ్మీర్ ప్రజలు తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే హక్కును ఈ పరిణామాలు ఎలా నిరాకరించగలవు? దీనినిబట్టి మనం తెలుసుకోగలిగింది ఏమిటంటే కాశ్మీర్ ప్రజలకు తమ భవితవ్య నిర్ణయ హక్కును ఇండియాఇవ్వదలచలేదు."

ఇండియా తన వైన్యాలలోప్రధాన భాగాన్ని ఉపసంహరించడానికి నిరాకరిస్తున్నందునే, కాశ్మీర్‌లో బైలెట్ జరపడం అసాధ్యమైందని సుహ్రావర్దీ అన్నారు. ఐ. రా. స. తీర్మానాలకు తప్పుడుఅర్థం చెప్పడం ద్వారా ఇండియా తన నిరాకరణను కప్పిపుచ్చుకొంటున్నదన్నారు. ఐ. రా. స. తీర్మానాలకు సరియైన అర్థం ఏమిటి అనే విషయాన్ని పరిష్కరించవలసిన న్యాయస్థానానికి తీసుకువెళ్లాలని తాము కోరామన్నారు.

అంతకుముందు ప్రతిపక్ష నాయకుడు సుహ్రావర్దీ ప్రసంగిస్తూ, కాశ్మీర్ సాయుధీకరణ, రాజ్యాంగ కేత్యా ఇండియాకు చెందుతుందని భారత ప్రధాని చేసిన ప్రకటన సరి కాదన్నారు. వైతికంగా కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగమన్నారు.

రష్యా వ్యాయామ నిపుణుల ప్రదర్శన

మద్రాసులో ప్రేక్షకుల ప్రశంస

మద్రాసు, మార్చి 31

ఇండియాలో పర్యటిస్తున్న సోవియట్ వ్యాయామ నిపుణుల్బృందం నేడిక్కడ రెండువేలమంది ప్రజల సమక్షంలో తమ వైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. వీరు 90 నిముషాలు చేసిన ప్రదర్శనలకు ప్రేక్షకులు పదేపదే హర్షం ప్రకటించారు.

వ్యాయామ సంస్కృతి అత్యున్నత దశను అందుకున్నదని ఈ ప్రదర్శనలు రుజువుచేశాయి. రష్యన్ పియానిస్టు ఒకరు ప్రదర్శకుల కిదలికకు అనుగుణంగా స్రుతిమేళవించారు. యవ్వనాన్నీ, సౌందర్యాన్నీ, సోవియట్ యూనియన్‌లో యువతీ యువకుల ఆనందమయ జీవితాన్నీ ఆ ప్రదర్శనలు చాటి చెబుతాయి.

సగటువయసు ముప్పయి ఏళ్ళకు పైబడి వున్నప్పటికీ, వ్యాయామ ప్రదర్శనంలో పాల్గొన్న రష్యా స్త్రీలు మెచ్చుకోదగిన శక్తిసామర్థ్యాలు చూపెట్టారు. ముప్పయి ఎనిమిదేళ్ళ మహిళ శ్రీమతి పోలినా దేనిలోనా (లేనిన్ గ్రాడ్) ప్రదర్శనలకు ప్రేక్షకులు హర్షాతిరేకంతో తిలకించారు. శ్రీమతి పోలినా వ్యాయామ పోటీలలో ప్రపంచ బహుమతులు పొందింది. వ్యాయామ ప్రదర్శనంలో పాల్గొన్న పురుషులలో అలెగ్జాండర్ సోబలోవ్‌ను ముఖ్యంగా పేర్కొనాలి. ఆయన వయస్సు ముప్పయి సంవత్సరాలు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు — ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లకింగ్‌హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంనేటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.